




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


గురువారం 27 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 321 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రంగంలోకి మార్కోస్

ప్రమాద స్థలం 40 మీటర్ల సమీపంలో సహాయ బృందాలు



# ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..





**ఢిల్లీ,ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్)**

ప్రధాని నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ ఇవాళ (బుధవారం) ఉదయం ప్రధాని అధికారిక నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై ప్రధానితో రేవంత్ చర్చించారు. తెలంగాణలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెండింగ్ నిధులూ విడుదల చేయాలని కోరారు. ఫేస్-2 మెట్రో లైన్, ఎయిర్‌పోర్ట్ పొడగింపు.. దానికి కావాల్సిన ఆర్థిక సహాయం.. అనుమతులు, మూసీ నది సుందరీకరణ నిధులు, కేంద్రం నుంచి వెనకబడిన జిల్లాలకు రావాల్సిన నిధులు, తెలంగాణకు ఐటీఐఆర్, ఐఐఎం, రీజనల్ రింగ్ రోడ్డుకు అనుమతులు, ఆర్థిక సహాయం వంటి అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పెండింగ్ సమస్యలను ప్రధాని దృష్టికి తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. వాటిని త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అయితే చర్చ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ ప్రమాదం గురించి ప్రధాని మోదీ అడిగారు. పరిస్థితి ఎలా ఉందంటూ ఆరా తీశారు. టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని రేవంత్ చెప్పారు. భారీగా నీరు, బురద పేరుకుపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రేవంత్ రెడ్డితోపాటు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, డీజీపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం పలువురు కేంద్రమంత్రులనూ రేవంత్ రెడ్డి

# ఆ మరణాలపై విచారణకు రెడీనా

## కెటిఆర్‌ను ప్రశ్నించిన రేవంత్ రెడ్డి



**ఢిల్లీ,ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్)**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ అనుమానాస్పదంగా మృతి చెందితే.. కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో ముడు అనుమానాస్పద మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న న్యాయవాది సంజీవ్ రెడ్డి, కేసు వేసిన లింగమూర్తి మరణాలపై కేసీఆర్ ఎందుకు విచారణ కోరడం లేదని సీఎం ప్రశ్నించారు. త్వరలోనే డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోందన్నారు. ప్రభుత్వానికి ఫిర్యాదు వస్తే తాము విచారణ చేపడతామని తెలిపారు. కేదార్ మృతదేహం ఇండియాకు రానుందన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యే దుబాయ్‌లోనే ఉన్నారని..

## ప్రతిపక్షాలు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదాన్ని కూడా

# రాజకీయం చేస్తున్నాయి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్):**

ప్రతిపక్షాలు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదాన్ని కూడా రాజకీయం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి దేశంలోనే టన్నెల్ అంశంలో అత్యున్నత నైపుణ్యం గల నిపుణులు ఉన్న ఆర్మీతో చర్చించామని చెప్పారు. ఇవాళ(బుధవారం) ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. దేశ సరిహద్దులో టన్నెల్ నిర్మించిన %ఐదీవీ% నిపుణులను టన్నెల్ లోపలకు పంపి రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేశామని




# శంభో శంకరా..!

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్):**

బంగారుపాళ్యం మండలం మొగిలిలోని కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడింది. బుధవారం ఉద యం స్వామి,అమ్మవార్లను సుగంధ భరిత మైన పుష్పాలతో అలంకరించిఅభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లానుంచే కాక కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తుల మొగిలి కిటకిటలాడింది. సాయంత్రం 3 గంటలకు కాణిపాక ఆలయం నుంచి ఈవో పెంచల కిషోర్‌తో కలసి ఎమ్మెల్యే మురళీమోహన్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ అభిషేక



## సినీ నటుడు పోసాని అరెస్ట్ !



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్):**

సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. గచ్చిబౌలిలోని మైహోం భుజ అపార్ట్‌మెంట్స్ లో ఉంటున్న పోసానిని ఏపీ రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోసానిని హైదరాబాద్ నుంచి అనంతపురం తరలించనున్నారు పోలీసులు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను అరెస్ట్ చేసినట్టు సమాచారం. క్రైమ్ నంబర్ 65/2025

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు

# సర్వం సిద్ధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్):**

ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ స్థానాలకు రేపు ఎన్నికలు జరగనున్నాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గంలో పది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 123 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరగనుంది. 22,493 మంది ఓటర్లు ఉన్నారు. 13,503 మంది పురుషులు, 8,985 మంది మహిళలు ఉన్నారు. శ్రీకాకుళం,





## నేటితో ముగియనున్న కుంభమేళ..

శివ నామస్మరణతో మార్మోగిన ప్రయాగ్ రాజ్

## త్వరలో లైఫ్ సైన్సెస్

# పాలసీ

## ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు



# ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..

కలిసే అవకాశం ఉంది.

**సీఎంకు పెద్ద లిస్ట్ ఇచ్చిన పీఎం.. అందులో ఏముందంటే..**

హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా.. చేపట్టిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్ర సహాయం, నిధులు త్వరితగతిన సాధించడమే లక్ష్యంగా ఇవాళ సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన జరిగింది. ప్రధాని మోడీని కలిసిన రేవంత్ 5 కీలక ప్రాజెక్టులపై ప్రధానితో కూలంకషంగా చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌పై ప్రధాని మోడీతో చర్చించారు. అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుపై తెలంగాణ బీజెపి నేతల్లో భిన్నాభిప్రాయాలు ఉన్న సంగతి తెలిసిందే. రేవంత్ మాత్రం మోడీ ఈ ప్రాజెక్టుపై ఆసక్తిగా ఉన్నారని, త్వరగా పూర్తిచేస్తే బాగుంటుందని కూడా అభిప్రాయపడ్డారని సీఎం రేవంత్ చెప్పడం ఇప్పుడు తెలంగాణ బీజేపి నేతలని ఇరుకున పెట్టినట్లు అయింది.

హస్తిన పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అండగా నిలవాలని ప్రధానిని సీఎం కోరారు. తెలంగాణకు చెందిన 5 కీలక అంశాలు, ప్రాజెక్టులపై ప్రధాని మోడీ, సీఎం రేవంత్ ల మధ్య ఈ చర్చ జరిగింది. అందులో ఒకటి తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.24,000 కోట్ల వ్యయమయ్యే హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్టు కాగా, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌లు చర్చలో ఇతర ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ఆర్ ఆర్ ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయాలని, మూసి పునర్జీవ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని, రీజినల్ రింగ్ రైల్, డ్రైపోర్టు మంజూరు చేయండని, సెమీ కండక్టర్ మిషన్ కు అనుమతించాలని కోరారు. ఈ అంశాలపై ప్రధానంగా ప్రధానితో చర్చించిన రేవంత్ రెడ్డి.. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేస్తే బాగుంటుందని మోడీ అభిప్రాయపడినట్లు చెప్పారు. మోదీ ఈ ప్రాజెక్టు విషయంలో సానుకూలంగా ఉన్నారన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు బీజేపీ తెలంగాణ నేతల్ని ఇరుకున పెట్టేస్తున్నాయి.

నిధులు సాధించాల్సిన బాధ్యత వారిదే.. సీఎం..

ఒకవైపు బీఆర్ఎస్ నేతలు పూర్తిగా మూసి ప్రాజెక్టుని వ్యతిరేకిస్తుంటే.. మరోవైపు తెలంగాణ బీజేపి కీలక నేతలు సైతం బీఆర్ఎస్ తో గొంతు కలిపి మాట్లాడుతున్నారు. రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మూసి పునర్జీవ ప్రాజెక్టుకు విరుద్ధంగా.. మూసి పరివాహక ప్రాంతంలో బస్తీ నిద్ర కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇక కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టు పెద్ద స్కాం అనేసారు. ఈ ప్రాజెక్టును రేవంత్ సర్కార్ ఏటీఎంగా మార్చుకుందని కూడా విమర్శించారు. తెలంగాణ బీజేపి నేతల స్టాండ్ ఇలా ఉంటే.. అందుకు విరుద్ధంగా ప్రధాని మోడీని తాను ఒప్పించినట్లుగా రేవంత్ వ్యాఖ్యానించడం సంచలనంగా మారుతుంది. సాక్షాత్తు ప్రధాని మోడీనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు కనుక.. ఇక విమర్శలు చేయడం మాని మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుతో సహా.. ఈ 5 కీలక ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు సాధించాల్సిన బాధ్యత.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌దే అంటూ రేవంత్ సవాల్ విసిరారు.

మరో వైపు.. ప్రధాని మోడీని కలిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టులతో చేసిన చిట్‌చాట్ సంచలనంగా మారుతుంది. ఈ చిట్ చాట్ లో కేటీఆర్‌పై సంచలన ఆరోపణలు చేశారు సీఎం రేవంత్. దుబాయ్‌లో మృతిచెందిన సినీ నిర్మాత కేదార్..కేటీఆర్‌కు సన్నిహితుడు, వ్యాపార భాగస్వామి అన్నారు రేవంత్ రెడ్డి. కాళేశ్వరంపై న్యాయస్థానంలో పోరాడుతున్న రామలింగమూర్తి, కాళేశ్వరం కేసు వాదించిన న్యాయవాది సంజీవరెడ్డి, ఇప్పుడు కేటీఆర్ బిజినెస్ పార్ట్‌నర్ కేదార్.. ఈ ముగ్గురివీ అనుమానాస్పద మరణాలే అన్నారు రేవంత్ రెడ్డి. కేదార్, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అత్యంత సన్నిహితులనీ, %ూాదీజ% టన్నెల్ ఘటనకు బీఆర్ఎస్ వైఫల్యమే కారణమనీ ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యంతోనే ప్రమాదం చోటు చేసుకుందన్నారు. కాళేశ్వరం వలె %ూాదీజ%లో లక్షల కోట్లు రావని నిర్లక్ష్యం చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణల కేసుల్లో ఈడీ దర్యాప్తు జరగాలనీ, కానీ ఈడీ ఎందుకు వెనకడుగు వేస్తోంది అని ప్రశ్నించారు.

# నేటితో ముగియనున్న కుంభమేళ..

లక్నో, ఫిబ్రవరి 26: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వ తేదీ పుష్య పౌర్ణమి నాడు ప్రారంభమైన మహా కుంభమేళ.. ఫిబ్రవరి 26వ తేదీ మహా శివరాత్రి పర్వదినం వేళ ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు.. సాగిన ఈ మహా కుంభమేళకు దేశ విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలి వచ్చి పుణ్య స్నానాన్ని ఆచరించారు. నెలన్నర పాటు సాగిన ఈ కుంభమేళలో దాదాపు 65 కోట్ల మంది పాల్గొన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చివరి రోజు అంటే.. ఫిబ్రవరి 26వ తేదీ త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచారించేందుకు దాదాపు రెండు కోట్ల మంది భక్తులు ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. శివ నామ స్మరణతో కుంభమేళ జరుగుతోన్న ప్రాంతం మార్మోగింది.

ఇక పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులపై యోగి ప్రభుత్వం హెలికాప్టర్లతో పూల వర్షం కురిపించింది. మరోవైపు ఈ మహాకుంభమేళకు హాజరైన భక్తులు, అయోధ్యలోని శ్రీరామాలయాన్ని సందర్శిస్తున్నారు. అలాగే వారణాసిలో కొలువు తీరిన కాశీ విశ్వేశ్వరుడిని సైతం వారు దర్శించుకొంటున్నారు. ఇంకోవైపు.. అయోధ్యలో శ్రీరాముడిని ఈ 52 రోజుల్లో 16 కోట్ల మంది దర్శించుకున్నారని సీఎం యోగి ఆదిత్య నాథ్ వెల్లడించారు.

ఇక ఈ మహాకుంభమేళ చివరి రోజు 20 క్వింటాళ్ల పూలను హెలికాప్టర్ల ద్వారా భక్తులపై చల్లారు. ఈ మహాకుంభమేళకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రమంత్రులతోపాటు ప్రముఖులు సైతం హాజరయ్యారు. దాదాపు 50 వేల మంది పోలీసులు.. ఈ కుంభమేళలో విధులు నిర్వహించారు.

ఇక జనవరి 30వ తేదీ మౌని అమావాస్య సందర్భంగా ఈ మహాకుంభమేళలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో అధికారికంగా పదుల సంఖ్యలో భక్తులు మరణించారని.. అదే సంఖ్యలో పలువురు గాయపడ్డారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. అలాగే దేశ రాజధాని ఢిల్లీలో ఈ మహాకుంభమేళకు వెళ్లేందుకు భక్తులు రైల్వే స్టేషన్‌కు పోటెత్తారు. ఆ క్రమంలో జరిగిన తొక్కిసలాటలో సైతం పలువురు మరణించగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. 144 ఏళ్లకు ఒక సారి వచ్చే ఈ కుంభమేళకు విదేశాల్లో స్థిర పడిన భారతీయ్యులు సైతం తరలి వచ్చారు.

# శంభో శంకరా..!

పూజలు ఘనంగా జరిగాయి. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. స్వామి,అమ్మవార్లు వృషభవాహనంపై పురవీధుల్లో ఊరేగారు. ఈ పూజా కార్యక్రమాలకు మాజీ జమీందార్ కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్,ఎస్పీ మణికంత కుటుంబసభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు.ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు.బంగారుపాళ్యంతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం మొగిలి దేవస్థానం వరకు ఈశ్వర్ కళ్యాణ్ అభయం ట్రస్టు నిర్వాహకులు ఉచిత బస్సులను నడిపారు.కురప్పల్లికి చెందిన సుకుమార్, శ్రీని ఫుడ్ పార్క్ యాజమాన్యం భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు.ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబీ విజయకుమార్,చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్పీ జయప్రకాష్, కాణిపాక ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, ధరణీప్రసాద్ నాయుడు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ అధికారిణి సుమన్‌ప్రియ, అర్చకులు హరికేష్ గురుకుల్, మంజునాథ గురుకుల్,సోము గురుకుల్,దండపాణి గురుకుల్

పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం అభిషేకం,రావణబ్రహ్మ వాహన సేవ, రాత్రి శేషవాహన సేవ వుంటాయి.

జనసంద్రమైన కమ్మసంద్ర

వి.కోట, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి):వి.కోటకు 18కిలోమీటర్ల దూరంలో వున్న కమ్మసంద్రలో వెలసిన కోటిలింగేశ్వరాలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం భక్తజనసంద్రంగా మారింది. ఆలయంలో వెలసిన కోటిలింగేశ్వరుడికి ఉదయాన్నే పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. ఆపై ప్రత్యేకంగా పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం 10 గంటలకు 108 అడుగుల మహాశివలింగానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు ఆంధ్రా, కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉత్సవమూర్తులను రథంలో కొలువుదీర్చి ఆలయమాడవీధుల్లో ఊరేగించారు. రథం ముందు కోలాటాలు, పండరి భజనలు, భక్తి గీతాలాపనలు, బాణసంచా వెలుగులు, మంగళవాయిద్యాలతో ఆ ప్రాంతం మార్మోగింది. రాత్రి జరిగిన స్వామివారి పల్లకి ఊరేగింపును చూసేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో కేజీఎఫ్ మార్గం పూర్తిగా వాహనాలతో కిక్కిరిసిపోయింది.ఆలయ ఆవరణంలో ప్రతిష్టించిన వేలాది శివలింగాలకు భక్తులు పూజలు చేశారు. ఆలయ కమిటీ తరపున భక్తులకు తీర్థ, ప్రసాదాలను పంచిపెట్టారు.మహాశివలింగం వద్ద సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు జనం ఎగబడ్డారు.

# ఆ మరణాలపై విచారణకు రెడీనా

అతను ఎవరు అని ప్రశ్నించారు సీఎం.

కొత్త ఢిల్లీలో రేవంత్ నేడు మీడియాతో మాట్లాడుతూ, ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌లో 11 సంస్థలు పని చేస్తున్నాయని సీఎం చెప్పారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఎస్ఎల్‌బీసీని వందశాతతం పూర్తి చేసి తీరుతామన్నారు. కమీషన్లు రావనే ఉద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పనులను కేసీఆర్ పక్కన పెట్టేశారని సీఎం ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని ఉద్ఘాటించారు. ప్రాజెక్టు పెరిగిన అంచనాలతో కలిపి రూ. 5,000 కోట్ల లోపే ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. ఇది పూర్తయితే మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని సీఎం వివరించారు.

నివేదిక వచ్చిన తర్వాతే చర్యలు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతే జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం నిపుణుల కమిటీ నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి. ఇక ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై స్పందించిన సీఎం.. ఉప ఎన్నికలు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు. 2014 నుంచి 2024 వరకు ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడూ ఉందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో ఎక్కడుందని ప్రశ్నించారు. పోటీలో లేని వారు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ సెటైర్లు వేశారు. అధ్యక్షుడు ఎవరైనా బీజేపీతోనే తమకు పోటీ అని రేవంత్ పేర్కొన్నారు. బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పని చేస్తోందని ఆరోపించారు.

వాళ్ల బాధ్యత కేంద్రానిదే

ఫోన్ టాపింగ్ అంశంలో విదేశాలలో ఉన్న వారిని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్న సీఎం.. ఈ విషయంలో కేంద్ర మంత్రులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. విదేశాల్లో ఉన్న వాళ్లను ఎవరు తీసుకొస్తారో తెలియకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెట్రోను కేంద్ర క్యాబినెట్ ముందుకు తీసుకురాకుండా అడ్డుకున్నదే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డే అని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాను ప్రధానికి ఇచ్చిన ఐదు విజ్ఞప్తులను సాధించుకొని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ మీద ఉందన్నారు . తన వంతుగా చేయాల్సింది తాను చేశానని అవన్నీ తీసుకొచ్చి క్రెడిట్ వాళ్ల సొంతం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇది చేస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి వారికి సన్మానం కూడా చేస్తానని సీఎం ప్రకటించారు. కేంద్రానికి రాష్ట్రం నుంచి పన్నులు ఎంత కడుతున్నామో అంతే స్థాయిలో రాష్ట్రాలకు వాటా రావాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు మెట్రో తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ, నాటి కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి అని గుర్తు చేశారు సీఎం.

ఫోన్ ట్యాపింగ్ కేసు హైకోర్టు మానిటరింగ్ చేస్తోందన్నారు. సీబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని బీజేపీ ఆలోచిస్తోందని ఆరోపించారు సీఎం. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని.. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారాయన. రాత్రికి రాత్రి తతాము ఎవరినీ అరెస్ట్ చేయబోమని.. అది తమ విధానం కూడా కాదన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్ విచారణ జరుగుతోందన్నారు సీఎం. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించామన్న సీఎం రేవంత్.. తాము చేస్తున్న పనులకు ప్రచారం కల్పించుకోవడం లేదన్నారు. ఇక తన కేబినెట్‌లోని మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వారందరూ అనుభవజ్ఞులేనని పేర్కొన్నారు. వారి వారి శాఖలో సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు.

# త్వరలో లైఫ్ సైన్సెస్ పాలసీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్):**

లైఫ్ సైన్సెస్ పాలసీపై త్వరలోనే క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని, దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. హెచ్ఐసీసీ బయో ఏషియా 2025 సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. ఈ యూనివర్సిటీని ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పుడున్న విద్యా వ్యవస్థలోని లోపాల వల్ల పట్టాతో బయటకు వచ్చే విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా నైపుణ్యం ఉండటం లేదన్నారు.ఈ గ్యాప్‌ను ఫిల్ చేయడమే మా లక్ష్యమని చెప్పారు. అందుకే పరిశ్రమల భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఫార్మా రంగంలో తెలంగాణలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కాలుష్యం లేకుండా వీటిని టైర్ 2, టైర్ 2 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. వికారాబాద్, జహీరాబాద్‌లో ఇప్పటికే స్థలాలను గుర్తించినట్లు వెల్లడించారు.

లగచర్లలో ఫార్మా పరిశ్రమల కాకుండా పర్యావరణహిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్నారు. మా ప్రభుత్వం ప్రజలు తెలిపే నిరసన, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని%ొ% అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. తెలంగాణలో యూఎస్ దిగ్గజ కంపెని ఆమ్జెన్, మరికొన్ని దిగ్గజ సంస్థలు రూ.5వేల కోట్లు- పెట్టు-బడి పెట్టేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు.

# రంగంలోకి మార్కోస్

**అమ్రాబాద్ (అక్షరం న్యూస్)**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు వేగం పుంజుకున్నాయి%ొ% గత అయిదు రోజులగా టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నారు.. ఇండియన్ మెరెయిన్ కమాండో ఫోర్స్ రంగంలోకి దిగింది. ఈ విభాగాన్ని మార్కోస్ అని పిలుస్తుంటారు.. ఈ కమాండోస్ నేల, నీరు, ఆకాశంలో రెస్క్యూ కార్యక్రమాలు చేపడతారు. ఆపరేషన్ మార్కోస్ రంగంలోకి దిగిన నేపథ్యంలో కార్మికులు బయటకు వస్తారని అందరూ ఆశిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకునేందుకు సొరంగంపై నుంచి కాని, పక్క నుంచి కానీ లోపలకు వెళ్లే మార్గాలను కూడా అన్వేషిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

కన్వేయర్ బెల్ట్ కు మరమ్మతులు

ఇక ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ, హైడ్రా, ర్యాట్ హోల్ మైనర్స్ సహా పలు సహాయక బృందాలు వారి వద్దకు వెళ్లేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటి వరకు సహాయక బృందాలు 13.5 కిలోమీటర్ల వరకు మాత్రమే చేరుకున్నాయి. అక్కడ ధ్వంసమైన టీబీఎం పరికరాలు ఉండటంతో సహాయకచర్యలకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు.. 11.5 కి.మీ నుంచి ఎయిర్ సప్లయ్ పైప్‌లైన్ వ్యవస్థ ధ్వంసమైంది. జీఎస్ఐ, ఎన్‌జీఆర్ఐ నిపుణులు బురద పరిస్థితిపై అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో 200 మీటర్ల వరకు 15 అడుగుల ఎత్తులో బురద పేరుకుపోయింది. గంటకు 3600 నుంచి 5000 లీటర్ల ఊట వస్తోంది. సొరంగ మార్గంలో 10వేల క్యూబిక్ మీటర్ల బురద ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కన్వేయర్ బెల్ట్‌కు సిబ్బంది మరమ్మతులు చేస్తున్నారు. కన్వేయర్ బెల్ట్‌తో గంటకు 800 టన్నుల బురద బయటకు తోడే అవకాశముందని చెబుతున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో పైకప్పు కూలిన ప్రాంతం భయంకరమైన ఊబిలా మారింది. పైకప్పు కూలినచోట 70% బురద, 30% నీళ్లు ఉండటంతో అక్కడ అడుగు వేయడానికి వీలులేకుండా ఉందని నిర్ధారించారు. ముఖ్యంగా 13.85 కిలోమీటర్ల పొడవైన సొరంగంలో చివరి 40 మీటర్లు సహాయ చర్యలకు సవాల్‌గా మారింది.

కూలిపోయే ప్రమాదం..

ఇక అక్కడి పరిస్థితిని రెస్క్యూ టీం సభ్యులు వీడియో తీశారు. ఇక్కడ చాలా ప్రమాదకరంగా ఉంది. పైకప్పునకు క్రాక్ వచ్చింది. కూలిపోయే ప్రమాదం ఉంది. ఇక్కడి నుంచి వెంటనే వెనక్కి వెళ్దాం పదండి. అంటూ రెస్క్యూ టీం సభ్యులు వీడియోలో మాట్లాడారు. ఇక మంగళవారం రాత్రి సమయానికి ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ మైనింగ్ నిపుణులు ప్రమాద స్థలానికి 40 మీటర్ల దగ్గరకు చేరుకున్నారు. ఇక అక్కడి నుంచి ముందుకు వెళ్లే అవకాశం లేకపోవడంతో వెనక్కి వచ్చేశారు.. మరలా ఈ బృందం నేటి ఉదయం టన్నెల్ లోకి వెళ్లింది.. టన్నెల్ లోకి వెళ్లి వచ్చేందుకు నాలుగు గంటల సమయం పడుతుందని చెబుతున్నారు.

# ప్రతిపక్షాలు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదాన్ని కూడా రాజకీయం చేస్తున్నాయి



అన్నారు. 200 మీటర్ల వరకు మట్టి, నీరు కలిసి... బురద పేరుకుపోయిందని.. దీని కారణంగా కొంతమేర ఆటంకం ఏర్పడింది వాస్తవమేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.పూర్తి స్థాయిలో నీటిని తొడేసి... టన్నెల్ బోరింగ్ మిషన్‌ను గ్యాస్ కట్టర్‌తో తీసివేయాలని చెప్పామన్నారు. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, నేవీ, రాట్ హోల్ మైనింగ్ సిబ్బంది సహకారంతో సిల్ట్ లోనికి వెళ్లి గల్లంతైన ఎనిమిది కార్మికుల ఆచూకీ కోసం ప్రయత్నం చేయబోతున్నామని తెలిపారు. రెండు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేస్తామని అన్నారు. ప్రకృతి వైపరిత్యాన్ని రాజకీయంగా లబ్ధి పొందేవారి గురించి మాట్లాడలేనని చెప్పారు. ప్రతిపక్షాలు అలా మాట్లాడడం దురదృష్టకరమన్నారు. ఈ ఘటన జరిగిన మూడు గంటల్లోనే తాను ఇక్కడికి వచ్చానని ఆరోజు నుంచి ఇప్పటి వరకు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# సినీ నటుడు పోసాని అరెస్ట్ !

అండర్ సెక్షన్ 196, 353(2),111 రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ యాక్ట్ 2033 నాన్ బెయిలబుల్ కింద నోటీసు జారీ చేసిన అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులు

తనను అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసులతో పోసాని వాగ్వాదం చేశారు నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ ప్రశ్నించారు పోసాని . ఆరోగ్యం బాగోలేదని పోసాని చెప్పినా అరెస్ట్ చేస్తున్నామని తమకు సహకరించాలని పోలీసులు పేర్కొన్నారు. అనంతరం ఆయనను కారులో ఏపీకి తీసుకొని వెళ్లారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు

# సర్వం సిద్ధం

విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పరిధిలో ఎన్నిక జరుగుతోంది. యూటీఎఫ్ నుంచి కోరెడ్ల విజయగౌరి, ఏపీటీఎఫ్ తరపున పాకలపాటి రఘువర్మ, పీఆర్‌టీయూ నుంచి గాదె శ్రీనివాసులనాయుడు పోటీ చేస్తున్నారు.ఇక, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 34 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవులు మధ్యనే ప్రధానంగా పోటీ ఉంటుంది. మొత్తం 3,14,984 ఓట్లు ఉంటే.. 1,83,347 మంది పురుషులు, 1,31,618 మంది మహిళలు ఉన్నారు. 19 మంది ట్రాన్స్ జండర్స్ కూడా ఉన్నారు. మొత్తం 456 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మరోవైపు.. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు మధ్య ప్రధానంగా పోటీ ఉంటుంది. మొత్తం 3,46,529 ఓట్లు ఉన్నాయి. మొత్తం 416 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఈ పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరగనుంది. ఈ ఓట్ల లెక్కింపు మార్చి మూడో తేదిన చేపడతారు..



# శ్రీ వీరభద్ర మచిలేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్






**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 26 / అక్షరం న్యూస్ :**
మహాశివుడి ఆశీస్సులు ప్రజలపై ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీలో ఉన్న శ్రీ వీరభద్ర మచిలేశ్వర స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ అభిషేకం చేశారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వామివారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడు అనుగ్రహించాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజలందరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మల్లికార్జున స్వామి ఆలయం లో పూజలు నిర్వహించిన రామగుండం సీపీ

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 26(అక్షరం న్యూస్)**
మహాశివరాత్రి పురస్కరించుకొని ఓదెల భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐజి డిసిపి చేతన తో స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన సిపి కి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు అనంతరం ఆలయ ఈవో బి సదయ్య సిపి కి మరియు డిసిపి చేతనకు శాలువులతో ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటాలను బహుకరించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం విద్యార్థులను అభినందిస్తూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్భంగా ఓదెల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరుగుతుందని, దర్శనం కి వచ్చి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రజలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవుని శీఘ్ర దర్శనం జరిగింది అని ఒక మంచి అనుభూతి తో ఆనందం గా వెళ్లే లాగా చూడాలి అని అధికారులకు సూచించారు. వాహన రాకపోకలకు ఇబ్బంది కలగా కుండా తిరిగి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా చూడాలని అధికారులకు సూచించారు అన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డిసిపి చెతన ఐపీఎస్ గ పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి , పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ పోత్కపల్లి ఎస్ఐ రమేష్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మారుమోగిన చిన్న అనంతగిరి దేవాలయం

## భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాటుచేసిన ప్రణవభక్త సమాజం సభ్యులు





**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 26 / అక్షరం న్యూస్ :**
మహాశివరాత్రి వేడుకలలో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ చిన్న అనంతగిరి శివాలయంలో మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు లక్ష మంది వరకు రావడంతో భక్తులు ఎక్కడ ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రణవ భక్త సమాజం సభ్యులు ఆలయంలో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టారు. ఉదయం నుంచి రుద్రాభిషేకంతో ప్రత్యేక పూజలు ప్రారంభమైనట్లు వివరించారు. ఈ ఆలయంలో స్వామివారిని నేరుగా దర్శించుకునే అవకాశం ఉండడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చినట్లు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ భక్తులకు కొంగుబంగారాన్ని అందిస్తున్న మహాశివుడిని హర హర మహాదేవ.. అంటూ నీలకంఠ స్వామిని భక్తిప్రపత్తులతో కొలిచేందుకు చిన్నా, పెద్ద అందరూ బుధవారం తెల్లవారుజామున స్నానాలు చేసి ఆదిదంపతులను దర్శించుకునేందుకు శివాలయాలకు క్యూ కట్టారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, రాజేంద్రనగర్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్లు, రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేకంగా మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రణవ భక్త సమాజము హైదర్ గూడ అధ్యక్షులు మొండ్ర నర్సింహా, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, ఉపాధ్యక్షులు సనివెల్లి కృష్ణ, బర్ల మల్లారెడ్డి, కోశాధికారి ఎస్. బీ.హరినాథ్, కార్యదర్శి కొండమీది హరినాథ్, ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, మొండ్ర కొమురయ్య, ప్రచార కార్యదర్శులు సాబాద విజయ్ కుమార్, మొండ్ర ఐలయ్య, కార్యవర్గ సభ్యులు ఎస్ జయానంద్ రెడ్డి, ఎం. బాలు, శ్రీకాంత్, పెంటల సుధాకర్ రెడ్డి, మ్యాడం రాము, సోమారం సురేష్, ఎల్ వెంకటేష్, సాబాధ ఆనంద్, రావుల గండయ్యా, రావుల జగన్, ఎం రాజు, కే. ప్రసాద్, ఇ.సహదేవ రెడ్డి, ఎస్. రమేష్, బీ. దయాకర్, గురుప్రీత్ సింగ్ పాల్గొన్నారు.




చిన్న అంతగిరి దేవాలయం లో అంగరంగ వైభావంగా శివ పార్వతి కళ్యాణం...
భజన, జాగరణ భక్తులకు ఎలాటి ఇబ్బందులు లేకుండా ప్రణవభక్త సమాజం సభ్యులు ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

# శ్రీ నాగ కమలేశ్వర స్వామి కి అడపా అనిల్ చౌదరి దంపతులు ప్రత్యేక పూజలు...

దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం..
అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు..






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ/ 26 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల పరిధిలోని నూతనకల్లు శ్రీనాగ కమలేశ్వర స్వామి దేవాలయం లో శ్రీ నాగ కమలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను తీసుకు వస్తున్న అడపా అనిల్ చౌదర్,ఆనంద్ దంపతులు వస్త్రాలు అందజేశారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు దంపతులు అన్నదానం వడ్డించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి మాట్లాడుతూ.. ప్రజల అందరిపై ఆ శివపార్వతుల చల్లని దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగమేశ్వరా.. ప్రజలను చల్లంగా చూడవయ్యా..

తీర్థాలలో శివయ్యకు ప్రత్యేక
పూజలు చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
పాల్గొన్న మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి,
టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 26 (అక్షరంన్యూస్)**
ఖమ్మం రూరల్: ప్రఖ్యాత తీర్థాలలోని సంగమేశ్వర స్వామి దేవస్థానాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం సందర్శించుకున్నారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి.. గర్భగుడిలో సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉభయ జిల్లాల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఈ సందర్భంగా కోరుకున్నారు.
లిఈ కార్యక్రమంలో..:లి కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భద్రకాళి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శివ పార్వతి కళ్యాణంలో మూలగుండం శివ రామకృష్ణ స్వామి శ్రీదేవి దంపతులు పాల్గొన్నారు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి26/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోశ్రీశ్రీశ్రీ భ్రామరి సహిత మల్లికార్జున స్వామి వార్ల రథోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి అయిజ మండలం సింధనూర్ గ్రామంలో ఉన్న శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో శివ పార్వతి కళ్యాణం శ్రీ మూలగుండం శివ రామకృష్ణ స్వామి శ్రీదేవి దంపతులు పాల్గొని శివ పార్వతి కళ్యాణం జరిపించడం జరిగింది. ఈ కళ్యాణానికి గ్రామంలో ఉన్న మహిళలు పిల్లలు పెద్దలు అందరూ శివ పార్వతుల కళ్యణోత్సవంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావడం జరిగింది.

## మార్కండేయనగర్‌లో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 26 / అక్షరం న్యూస్ :**

మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయ నగర్ ప్రజలు ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నవోదయ యువజన సంఘం అధ్యక్షులు కోట పవన్ ఆధ్వర్యంలో శివాలయంలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేశారు. అనంతరం ఉపవాసం విడిచి యువజన సంఘం వారు ఇచ్చే పండ్లను స్వీకరించారు. ఈ కార్యక్రమం లో కైరంకొండా శంకర్, నవోదయ యూత్ ఉపాధ్యక్షులు మల్లేష్, నవీన్, యూత్ మధు గౌడ్, సభ్యులు సురేష్, చిన్న భాయ్, శివ, చింటూ, భాస్కర్, భారత్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓం నమశ్శివాయ నామముతో మారు మ్రోగిన "శివాలయాలు"



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం శివనగర్ లోని శివాలయంలో మున్సిపల్ ప్రక్కన విశ్వనాథ ఆలయంలో మొదలగు అనేక ఆలయంలలో మహాశివరాత్రి సందర్భంగా భోలా శంకరుని హరి హర మహాదేవ శంభో శంకర, ఓం నమశ్శివాయ శివ నామంతో శివాలయాలలో భక్తులతో మారి మ్రోగాయి. భక్తులు ఉదయము నాలుగు గంటల నుండి భక్తి శ్రద్ధలతో జలాభిషేకం పాలాభిషేకం పంచామృతాలతో అభిషేకాలు చేసి మారేడు పత్రి, ఏకబిల్వం, అనేక రకాల పూలతో అలంకరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భజన కార్యక్రమం నిర్వహించి ఉపవాసాలతో జాగారాలు చేసి రాత్రి 11:30 నిమిషాలకు లింగోద్భవ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాలను ఆలయ అధికారులు, పాలకవర్గాలు, శివ స్వాములు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## సింగరేణిలో కూడా ముస్లిం ఎంప్లాయిస్ కీ రంజాన్ మాసం లో డ్యూటీ సమయానికి గంట ముందు రిలీవ్ చేయాలి

### మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 26/ అక్షరం న్యూస్ -**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం మన సింగరేణి కంపెనీలో కూడా పనిచేసే ముస్లిం ఎంప్లాయిస్ అందరికీ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని డ్యూటీ సమయానికి ఒక గంట ముందు రిలీవ్ అయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిఎం పర్సనల్ కవిత నాయుడు మేడం కి మెమోరెండం ఇవ్వడం జరిగింది జిఎం సానుకులంగా స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇంప్లిమెంట్ అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రజాక్ జనరల్ సెక్రెటరీ ఆసిఫ్ బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సవీర్, ఖాసీం, జానీ, సిబాహతుల్లా, హైదర్, గౌస్,అతహార్ తదితర సభ్యులు పాల్గొనడం జరిగింది.



## మల్లికార్జున ఆలయంలో భక్తుడి ప్రాణాలు కాపాడిన ఎస్సై



**ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్)**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆలయానికి భారీ ఎత్తున వివిధ జిల్లాల నుండి భక్తులు వచ్చిన తరుణంలో అక్కడికి వచ్చిన కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఓరుసు శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని వెళ్తున్న తరుణంలో గుండెపోటు గురై ఒక్కసారిగా కింద పడిపోయాడు అది గమనించిన స్థానిక ఎస్సై దీకొండ రమేష్ వెంటనే స్పందించి సి పి ఆర్ చేసి భక్తుడి ప్రాణాలు కాపాడారు వెంటనే పోలీస్ వాహనంలోనే హాస్పిటల్ తరలించారు ఆలయానికి వచ్చిన భక్తులు అదే విధంగా మండలంలో ప్రజలంతా ఎస్సై దీకొండ రమేష్ ను అభినందనలు తెలియజేస్తున్నారు పోలీస్ అంటే శిక్షించడమే కాదని రక్షించడం కూడా తెలుసని నిరూపించుకున్నాడు భక్తుడి ప్రాణాలు కాపాడిన పోలీస్ ఆఫీసర్ ది గ్రేట్ అని ప్రజలంతా హర్షిస్తున్నా

## పరకాల నియోజకవర్గం ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

– డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్



**హన్మకొండ జిల్లా /పరకాల నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఈరోజు పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల్ కటాక్షపూర్ గ్రామంలోని కోటగుళ్ళు త్రికుటాలయం శివాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ మహా శివుని కోరుకున్న లిబిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు స్వర్ణలత దంపతులు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు వాడికారి రాజు అల్లి మహేందర్ పీసాల సాంబయ్య %ంస%.సర్దార్ కందగట్ల రమేష్ ఎండీ..హిమామ్ పాషా నిమ్మల నాగరాజు సంగ ఐలయ్య మత్తె వెంకటేశ్ మారేపల్లి రాజన్న కీర్తి లక్ష్మణ్ మచ్చిక నగేష్ తొర్నే రఘు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు!



**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి26 (అక్షరం న్యూస్)**


.తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో సందడి నెలకుంది. మహాశివరాత్రి పర్వదినం కావడంతో ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మంచిర్యాల, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ వంటి జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. దీప దానాలు, గోదావరి మాతకు విశేష పూజలు చేస్తున్నారు. సైకత లింగలకు పూజలు చేస్తున్నారు. ఆలయంకు చేరుకొని కాళేశ్వర ముక్తీశ్వర స్వామినిదర్శించుకుంటున్నారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాళేశ్వర క్షేత్రంలో మంగళవారం నుంచి గురువారం వరకు మూడు రోజుల పాటు శివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఉదయం 10-00 గం?లకు మంగళవాయిధ్యాలతో దీపారాధన, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం రక్షాబంధనం, దీక్షా వస్త్రధారణ రుత్విగ్వరణం మృత్సంగ్రహణము, దేవతారాధన నవకలశారాధన, నవగ్రహారాధనము, మండప దేవతారాధన, వృషభ ధ్వజారోహణం కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 4-00 గం?లకు: అగ్ని ప్రతిష్ఠ రుద్రహవనము.

రాత్రి 08-00 గం?లకు : ఊరేగింపు, ఎదురుకోలు సేవ రాత్రి 08-30 గం?లకు ప్రసిద్ధ కళాకారులచే భక్తి సంగీత కార్యక్రమములు జరిగాయి.

ప్రధానంగా బుధవారం శివరాత్రి మహోత్సవం రోజు భక్తుల రద్దీ నెలకొంటుంది. సాయంత్రం 4-35 గం?లకు శ్రవణా నక్షత్రయుక్త కర్కాటకలగ్న మందు శ్రీ ముక్తీశ్వరశుభానందలకు కళ్యాణ మహోత్సవము, అక్షతారోపణము చేశారు. రాత్రి 12-00 గం?లకు ఋత్వికులు లింగోద్భవ పూజ, అనంతరం చండి, కాళరాత్రి హోమము నిర్వహించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ తల్లిదండ్రులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు రవాణా, తాగునీటి సౌకర్యం, అత్యవస వైద్య సేవలు, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి మహేష్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు



## నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్ ఫిబ్రవరి 26 అక్షరం న్యూస్**

హుస్నాబాద్ నియోజకవర్గంలో మహాశివరాత్రి సందర్భంగా బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో పార్వతీ పరమేశ్వర ఆలయంలో స్వామి వారిని, కోహెడ మండలం గొట్లమెట్ల గ్రామంలో శివాలయంలో స్వామి వారిని, హుస్నాబాద్ పట్టణంలోని సిద్దేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మరకత లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొట్లపల్లి గ్రామంలోని మహాశివరాత్రి సందర్భంగా స్వయంభూ రాజరాజేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భక్తులకు అందుతున్న సౌకర్యాలు ఇలాంటి ఇబ్బందులు లేకుండా త్వర త్వరగా ఉన్న భక్తులను దర్శనానికి పంపించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. భక్తులతో మాట్లాడారు. అక్కడే ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపులో హెల్త్ చెకప్ చేయించుకున్నారు. పొట్లపల్లి స్వయంభురాజ రాజేశ్వర స్వామి హుస్నాబాద్ ప్రాంత వాళ్లే కాకుండా ఇతర జిల్లాల వాళ్లు కూడా కొంగుబంగారం పెద్ద ఎత్తున ప్రతి సోమవారం స్వామివారిని దర్శించుకుంటారన్నారు. మహాశివరాత్రి రోజు కావడంతో ఉదయం నుండి అభిషేకాలు జాగరణలతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారని, అధికారులు ముందే సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. 20 సంవత్సరాలు అప్పట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి శివరాత్రి దర్శించుకుంటున్నాను. భక్తులకు శాశ్వత డ్రింకింగ్ వాటర్ అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రాజెక్టులు పూర్తి అయిన మంచి పంటలతో సుభిక్షంగా ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ స్వామిని వేడుకున్నారని తెలిపారు. అనంతరం అక్కన్నపేట మండలం కేశవపూర్ గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో శివాలయంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్ రావుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సైదాపూర్ మండలం గుజ్జులపల్లి లో శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. వంగర గ్రామంలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉంది అధికారులు బాధ్యతలు తీసుకొని తాగు సాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవికాలంలో గ్రౌండ్ వాటర్ పడిపోయినప్పుడు కొంత ఇబ్బందికర పరిస్థితి ఉంటాయని దానిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికే పంచాయతీ రాజ్ గ్రామీణ నీటీ సరఫరా మంత్రి సీతక్క ఎన్ని నిధులు అయినా ఇస్తామని చెప్పారని తెలిపారు. మంత్రి వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు కంది తిరుపతిరెడ్డి, బోయిని నిర్మల జయరాజ్, దొంత సుధాకర్, వైస్ చైర్మన్ బంక చందు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న,కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్, మంద ధర్మయ్య, బసవరాజు శంకర్, చిత్తారి పద్మ, వల్లపు రాజు, బురుగు కృష్ణస్వామి, పెరుమండ్ల నర్సా గౌడ్ ఆలయ ఈవో పి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలి..

## మధిర శివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం,రాహుల్ గాంధీ పేరిట పూజలు.. జాతరలో చిన్న నాటి మిత్రులతో కలసి మిఠాయిలు కొనుక్కొని సందడి... మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 26 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలని, ప్రపంచం లో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమం గా ఉండాలని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి మధిర నియోజకవర్గ కేంద్రంలో నీ శివాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభు త్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయిం చారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు.






# రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలి..


### రాష్ట్ర ప్రభుత్వం,రాహుల్ గాంధీ పేరిట పూజలు.. జాతరలో చిన్న నాటి మిత్రులతో కలసి మిఠాయిలు కొనుక్కొని సందడి మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 26(అక్షరంన్యూస్)**

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రపంచం లో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమం గా ఉండాలని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం లోని పురాతన శివాలయం లో, మధిర నియోజకవర్గ కేంద్రంలో నీ శివాలయం లో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో





ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీల వెంకట నర్సిరెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బోర్ర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పురస్కరించుకొని జనగామ శివాలయం టెంపుల్ లో పూజలు నిర్వహిస్తున్న గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్-మనాలి ఠాకూర్ దంపతులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మహాశివరాత్రి పురస్కరించుకొని బుధవారం జనగామ శివాలయం టెంపుల్ లో పూజలు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్-మనాలి ఠాకూర్ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండుగ శివపార్వతుల వివాహం జరిగిన రోజు ఈరోజు శివుడు తాండవం చేసే రోజు ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహాశివరాత్రి ఎంత ప్రాముఖ్యమైనది కుటుంబ పరిస్థితులలో ఉన్నవారికి, ప్రపంచంలో గాఢమైన ఆకాంక్ష ఉన్నవారికి కూడా మహాశివరాత్రి ఎంతో అవశ్యకం కుటుంబ పరిస్థితులలో నివసించేవారు మహాశివరాత్రి ని శివుని పెళ్లిరోజుగా భావిస్తారు ఈరోజు శివుడు తన శత్రులందరినీ జయించిన రోజున భావిస్తారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్)**

ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ సతీసమేతంగా హాజరై మొక్కులు చెల్లిస్తున్నారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఏసీపి కి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చన నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు అనంతరం ఆలయ అధికారులు ఏసీపీకి శాలువాతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు

## మహాశివరాత్రి అనేది భారతదేశ ఆధ్యాత్మికలో ఎంతో ముఖ్యమైనది:- గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మహాశివరాత్రి పురస్కరించుకొని గోదావరి నది, కోదండ రామాలయం శివాలయం టెంపుల్ లో ఎమ్మెల్యే గౌరవ రాజ్ ఠాకూర్-మనాలి ఠాకూర్ దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.లిరాజ్ ఠాకూర్ మాట్లాడుతూ మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండుగ శివపార్వతుల వివాహం జరిగిన రోజు ఈరోజు శివుడు తాండవం చేసే రోజు ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహాశివరాత్రి ఎంత ప్రాముఖ్యమైనది కుటుంబ పరిస్థితులలో ఉన్నవారికి, ప్రపంచంలో గాఢమైన ఆకాంక్ష ఉన్నవారికి కూడా మహాశివరాత్రి ఎంతో అవశ్యకం కుటుంబ పరిస్థితులలో నివసించేవారు మహాశివరాత్రి ని శివుని పెళ్లిరోజుగా భావిస్తారు ఈరోజు శివుడు తన శత్రులందరినీ జయించిన రోజున భావిస్తారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాలకుర్తి మండలం బుధవారం మహాశివరాత్రి పురస్కరించుకొని బుగ్గ రామ లింగేశ్వర స్వామి ఆలయం టెంపుల్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్-మనాలి ఠాకూర్ దంపతులు పూజలు నిర్వహించారు. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండుగ శివపార్వతుల వివాహం జరిగిన రోజు ఈరోజు శివుడు తాండవం చేసే రోజు ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహాశివరాత్రి ఎంత ప్రాముఖ్యమైనది కుటుంబ పరిస్థితులలో ఉన్నవారికి, ప్రపంచంలో గాఢమైన ఆకాంక్ష ఉన్నవారికి కూడా మహాశివరాత్రి ఎంతో అవశ్యకం కుటుంబ పరిస్థితులలో నివసించేవారు మహాశివరాత్రి ని శివుని పెళ్లిరోజుగా భావిస్తారు ఈరోజు శివుడు తన శత్రులందరినీ జయించిన రోజున భావిస్తారు ఈ కార్యక్రమంలో అయోధ్య సింగ్ కార్పొరేటర్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ సమితి ఆద్వర్యంలో బుగ్గ రామ లింగేశ్వర స్వామి ఆలయం నికి శివరాత్రి మహోత్సవ పూజ కార్యక్రమానికి విచ్చేస్తున్న భక్తులకు పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పండ్లు పంపిణీ చేశారు. రామగుండం నియోజకవర్గం లో జరిగే అభివృద్ధి పనులను ప్రజలు సహకరించాలని కోరారు అదేవిధంగా ఎలాంటి సమస్యలు ఉన్న మీ ఎమ్మెల్యేగా మి కొడుకు రాజ్ ఠాగూర్ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గాం మరియు పాలకుర్తి మండలం సంబంధించిన నాయకులు భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు తదితరులు ఉన్నారు.

## రామగుండం కార్మిక క్షేత్రంలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు





**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కార్మిక క్షేత్రమైన రామగుండం పారిశ్రామిక పట్టణ పరిధిలో పలు దేవాలయాల్లో మహాశివరాత్రి పర్వదినం వేడుకలు బుధవారం హర హర శంభో శంకర మహాదేవ అంటూ భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. బుధవారం తెల్లవారుజాము నుండి ఎన్టీపీసీ పట్టణ పరిధిలోని పర్మినెంట్ టౌన్షిప్ పరిహార దేవాలయ ప్రాంగణం శివాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలను ఆలయ పూజారి రాంపల్లి వామన శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, వీటితో పాటు కృష్ణానగర్ కాలనీ రాధాకృష్ణ దేవాలయం, మేడిపల్లి సెంటర్ చిలకలయ్య గుడి, గౌతమి నగర్ శివాలయంలో మహా శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, దీంతోపాటు రామగుండం సమీపంలో గల గోదావరి నది లో పుణ్య స్థానాలు ఆచరించేందుకు బుధవారం తెల్లవారుజామున నుండి భక్తులు వేలాదిమందిగా తరలివచ్చారు, గోదావరి నదిలో నీటి ప్రవాహం తగ్గడంతో భక్తులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినాల్ని పురస్కరించుకొని ఎన్టిపిసి చిలకలయ్య గుడిలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పుస్తె మట్టేలు మరియు ఆలయ నిర్వాహకులు చెప్యాల రామారావు అనుపమ దంపతుల ఆధ్వర్యంలో తలంబ్రాలు పట్టు వస్త్రాలు మేళ తాళాలతో ఆలయానికి బయలుదేరి సమర్పించారు. మల్కాపూర్ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శివ పంచాయతన ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సొసైటీ డైరెక్టర్ హేమ్లు ని పరామర్శించిన .. యల్లంకి సత్యనారాయణ , లకావత్ గిరిబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 26 (అక్షరంన్యూస్)**

జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండా గ్రామ పంచాయతీ చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ లకావత్ హేమ్లు ఇటీవల పెరాలసిస్ చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా బుధవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ , వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చాపలమడుగు రామ్మూర్తి, రెడ్డిబోయిన రాము, మద్దిబోయిన రాజ్‌కుమార్ పాల్గొన్నారు .

## ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ... యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 26 (అక్షరంన్యూస్)**

జూలూరుపాడు మండల సాయిరాంతండా గ్రామంలో గుగులోత్ వీరు ఇల్లు పురిగుడిసెలు దగ్ధమైన ఇల్లు ను యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు వారు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని గిరిబాబు డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి

**..... అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

**ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్..**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 26( అక్షరంన్యూస్)**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పజెప్పాలని సూచించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ, ఒకటికి రెండు సార్లు పోలింగ్ సామగ్రి సరిచూసుకొని తీసుకొని వెళ్ళాలని, ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టార్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది , 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని అదనపు కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పోలింగ్ సామాగ్రితో ఎన్నికల విధుల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి తరలివెళ్లి, పోలింగ్ కేంద్రంలో గురువారం నాటి పోలింగ్ కు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.సహాయ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నాగ కమలేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ/26 (అక్షరంన్యూస్)**

మహాశివరాత్రి సందర్భంగా తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ నాగ కమలేశ్వర స్వామి వారి దేవస్థానం( నాగుల చెరువు) వద్ద మహాశివరాత్రి పండుగ సందర్భంగా స్వామివారికి పంచామృత రుద్రా భిషేకములు, శివ కళ్యాణ మహోత్సవం ,మహా అన్నదానం కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి దంపతులఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని ప్రభాకర్ రావు, నరసింహారావు, తూము వెంకటయ్య, కళ్యాణపు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, కాపా మహేష్, పాల్గొని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేరడ శివాలయంలో స్నాన ఘట్టం ప్రారంభం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 26 (అక్షరంన్యూస్)**

చింతకాని : చింతకాని మండలం నేరడ గ్రామంలోని శివాలయంలో స్నాన ఘట్టం ఏర్పాటు చేసేందుకు తన వంతుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇటీవల రూ.3 లక్షల రూపాయలను విరాళం ఇవ్వగా.... ఆ స్నానఘట్టాన్ని మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరింపజేశారు. అనంతరం శివాలయంలో దయాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగాలకుపోటెత్తిన భక్తులు గోదావరినదిలో-పుణ్య స్నానాలు

**వెల్గటూర్ (జగిత్యాల)/అక్షరం న్యూస్:-**



మహాశివరాత్రిపర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పార్వతికోటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఉదయం నుంచే వేలాది మంది భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నా నాలు ఆచరించి, కోటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తునభక్తులు బారులు తీరారు.స్వామి వార్లను దర్శించుకోవడానికి వివిధ రకాల వాహనాల్లో కోటిలింగాల క్షేత్రానికి చేరుకొని గోదావరి లో స్నానం చేసి స్వామి వార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు భక్తులు.కోటిలింగాలలో నిండు కుండల నీరు ఉండటం, గోదావరి స్నానానికి అనువైన ప్రదేశం కావడం,మరియు శైవ క్షేత్రం కావడంతో భక్తులు పోటెత్తారు.సుదూర ప్రాంతాలనుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.ఆలయం మొత్తం శివణమస్మరనతో మారుమ్రోగింది.ఇకమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ అధికారులు,పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు.పోలీసులు ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నారు.అలాగే మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయి శివ నామస్మరణతో మారుమ్రోగాయి.



# ప్రజల్లో మమేకమైన కమ్యూనిస్టు నేత కాసాని అయిలయ్య ..

**భావితరాలకు ఆదర్శం అయిలయ్య జీవితం..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 26 (అక్షరంన్యూస్)**



వైరా:- ప్రజల్లో మమేకమైన నేత కాసాని అయిలయ్య అని తెలంగాణ రైతు సంఘ జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం,జియంపిఎస్ ఆధ్వర్యంలో కాసాని అయిలయ్య సంతాప సభ నిర్వహించారు, అయిలయ్య చిత్రపటానికి జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతు సంఘం పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన కాసాని అయిలయ్య సంతాప సభ లో రాంబాబు మాట్లాడుతూ పేదలు రైతుల కోసం తుది శ్వాస విడిచే వరకు అవిశ్రాంతంగా కృషి చేసిన యోధుడు అయిలయ్య అన్నారు. అనేక నిర్బంధాలు ఎదురుకున్ని సిపిఎం ను గ్రామ, గ్రామానికి విస్తరించడం లో అయిలయ్య త్యాగం వెలకట్టలేనిది అన్నారు, రైతు సంఘం నాయకుడు గా రైతు సమస్యలు పరిష్కారం కోసం, గొర్రెలు మేకలు పెంపకం దారులను సంఘటితం చేసిన పోరాటం లో అయిలయ్య ప్రత్యేకత సంతరించుకున్నారు అని అన్నారు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పోడు సాగు దారులకు మద్దతు గా అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర అయిలయ్య ది అన్నారు, మాజీ ఎంపిపి బొంతు సమత మాట్లాడుతూ కాసాని అయిలయ్య స్తానిక సంస్థల పరిపాలన లో ప్రజలకు ఉపయోగపడే విధంగా సమర్దవంతంగా, నీతివంతమైన పాలన అందించడం లో ఆదర్శం గా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి కృష్ణారావు, గుమ్మా నరిసింహరావు , బాణాల శ్రీనివాసరావు తోట నాగేశ్వరరావు, ఎస్ కె జమాల్, మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు,హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, నారి కొండ అమరేంద్ర, రుద్రాక్షల నరసింహాచారి,వడ్లమూడి మధు, రాచ్చబంట్టి బద్రీన్న, పారుపల్లి శ్రీనాధ్,సంక్రాంతి పురుషోత్తం, తోట కృష్ణవేణి, కామినేని రవి, దేవభక్తిని నరసింహారావు, మాడపాటి రాజేష్,ఎస్ కె పాషా ,ఓర్స సీతారాములు, అమరనేని కృష్ణ, నూకల వెంకటేశ్వరరావు, నర్వనేని ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష

**ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి , ప్రతినిధి ఫిబ్రవరి -26 అక్షరం న్యూస్‌బీ**



ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని లికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్షలి సూచించారు. బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రి సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం లికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ,లి పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలో దాదాపు 31 వేల పట్టభద్ర ఓటర్లు, 1100 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని అన్నారు. సజావుగా పోలింగ్ జరిగేందుకు సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ఎండలు దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి జిల్లా రవాణా అధికారి రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్‌లో శ్రీ నాగకమలేశ్వర

## ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు ..





**ఘనంగా స్వాగతం పలికిన గ్రామ ప్రజలు యువత..**

**శాలువాతో సన్మానించిన గ్రామ యువత..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 26 (అక్షరంన్యూస్)**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నూతనకల్ గ్రామంలో కొలువైవున్న శ్రీ నాగకమలేశ్వర ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ నాగకమలేశ్వర ఆలయ ఛైర్మన్ కళ్యాణపు శ్రీనివాసరావు సండ్ర వెంకటవీరయ్య కి శాలువా కప్పి సన్మానించారు. మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు సండ్ర వెంకటవీరయ్య కి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా విచ్చేసిన సండ్ర వెంకటవీరయ్య ని ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ డైరక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, నారపోగు జమలయ్య, కళ్యాణపు కృష్ణయ్య , గణేషుల రమేష్ తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం పమ్మి కృష్ణారావు, ప్రభాకర్, నాయుడు అప్పారావు, గుర్రం రాంబాబు , సులగం శ్రీనివాసరావు, ఉపేంద్ర చారి, మురళీ, అవినాష్ కుషిద్, గ్రామ ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేరుసంఘం ఆధ్వర్యంలో కులదైవం ఉత్సవాలు



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 26 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మేరు సంఘం అధ్వర్యంలో లో ఘనంగా మేరు కులదైవం అయిన శంకర్ దాసమయ్య పేరు మీద ఉత్సవములు ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున నిర్వహిస్తారు ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని పంటలు బాగా పండాలని పెద్దపల్లి లోని అన్ని దేవాలయములో ప్రత్యేక అభిశేకములు నిర్వహించడం జరిగింది ముత్యాల పోచమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజతో ప్రారంభించి శివాలయం మీదుగ శోబాయాత్ర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో పెద్దపల్లి మేరు కుల సభ్యులందరూ పాల్గొన్నారు

## వినాయక మందిరంలో అభిషేకం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 26(అక్షరంన్యూస్)**

వైరాలోని గణేష్ నగర్ లో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక మందిరంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం వినాయక స్వామి వారికి పంచామృతములతో అభిషేకం నిర్వహించారు అనంతరం భక్తులు గోపూజ నిర్వహించారు ఆలయ అర్చకులు భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు ఈ కార్యక్రమంలో మందిర్ కమిటీ చైర్మన్ పుప్పాల అనంతరామయ్య సెక్రెటరీ మాదినేని లక్ష్మణరావు కోశాధికారి రంగా సత్యనారాయణ వాసవి దంపతులు వై బుచ్చి రామారావు శ్రీదేవి దంపతులు పిల్లలమర్రి శ్రీకాంత్ రేచర్ల పద్మావతి తదితరులు అభిషేక కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## జాతర భక్తులకు మజ్జిగ పంపిణీ



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 26 (అక్షరంన్యూస్)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వైరా వాసవి క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో గండగలపాడు సాయిబాబా గుడి దగ్గర లక్ష్మీపురం తిరునాళ్లకు వెళ్లే భక్తులకు పండ్లు పులిహోర ప్రసాదం మజ్జిగ అందజేశారు . జాతరకు వెళ్లే భక్తులకు వాసవి క్లబ్ ద్వారా అందించటం కల్వ సుజాత ఆర్యవైశ్య అభిమాన సంఘం సభ్యులు అభినందించారు ఇక ముందు కూడా మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కల్వ సుజాత అభిమాన సంఘం సభ్యులు అను మోలు భాస్కరరావు వైరా వాసవి క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు సెక్రటరీ జివివి రవికుమార్ ట్రెజరర్ మైలవరపు శ్రీనివాసరావు రాయల వాసు రాయల కృష్ణారావు రాయల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ కు ఘన సన్మానం...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 26 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నల్గొండ జిల్లాల 320 %జు% మాజీ గవర్నర్ గాట్ అంబాసిడర్ వైరా లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ కు గండూరి గార్డెన్స్ సూర్యాపేటలో పూర్వ జిల్లా గవర్నర్ల సన్మానోత్సవ వేడుకల్లో జిల్లా 320%జు% గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు సన్మాన గ్రహీత పూర్వ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి పూర్వ గవర్నర్లు జిల్లా అభివృద్ధికి తోడ్పడుతూ హోమ్ క్లబ్ అభివృద్ధికి తోడ్పడుతు ఉన్నారని తెలిపారు. ప్రతి నూతన గవర్నర్ కు జిల్లాలో అన్ని క్లబ్బులు రీజియన్ చైర్మన్లు జోన్ చైర్మన్లు గవర్నర్ చేపట్టిన సేవకార్యక్రమాలకుతోడ్పడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ గవర్నర్లు అందరూ చక్కగా ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా జిల్లాను ముందుకు తీసుకెళ్లారని పూర్వ జిల్లా గవర్నర్లను సన్మానించడం ఒక పవిత్ర కార్యక్రమాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ కె వి ప్రసాద్ జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ శివశంకర్ సింహాద్రి జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ తుమ్ములూరి మురళీధర్ రెడ్డి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జి ఎల్ టి కోఆర్డినేటర్ సతీష్ కుమార్ కోడె గండూరి కృపాకర్ గుడి పూరి వెంకటేశ్వరరావు మదన్మోహన్ రేపాల డాక్టర్ వసుంధర దేవి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దూకుడు కోన సాగేనా !

## బి.సి. నినాదంతో పులి ప్రసన్న.

### ఆశీర్వదించాలని కొమురయ్య వినతి.







**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి ,ఫిబ్రవరి 27.(మహమ్మద్ యూసుఫ్ అలీ )**

రాష్ట్రంలో జరుగుతున్న పట్టబద్రుల ఎన్నికల సమయం ఎట్టకేలకు ఆసన్నం అయ్యింది. ఎమ్మెల్సీ గా గెలిచిన వారెవరూ ఇంత వరకు ఇదీ చేశాం అని చెప్పుకోవడం ఎక్కడ చూడలేధు, సరికదా వారు జనాలతో ముఖ్యంగా తమకు ఓటు వేసిన పట్టబద్రుల తో నైనా కలుస్తున్న దాఖలాలు చాలా తక్కువ. అయినా ఈ ఎన్నికల కు ఓ ప్రత్యేకత ఉంది.చదువుకున్న యువత ఆలోచనా విధానాన్ని కొంత వరకు పసిగట్టే ఆస్కారం ఉంటుంది. సమాజం లోని పట్టభద్రులు తమవైపే ఉన్నారని రుజువు చేసుకోవడానికి ఈ ఎన్నికలను కూడ పార్టీలు సవాలుగా తీసుకుని గెలిచే ప్రయత్నం చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని పెద్దపల్లి జిల్లా ను విశ్లేషిస్తే ఇక్కడ ముఖ్యంగా ముగ్గురు మద్యే పోటీ నెల కొంధి. కాంగ్రెస్ తరఫున అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి, స్వతంత్ర అబ్యర్తి గా పులి ప్రసన్న , బి.జె.పి. తరఫు నుంచి మల్క కొమురయ్య బరీ లో ఉన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, తమ తమ నియోజక వర్గాల్లో అధికార పార్టీ నాయకులు, తమ వంతు గెలుపు ప్రయత్నాలు చేస్తుండగా బి.జె.పి కూడ జోరు పెంచింది. ఇక్కడ ముఖ్యంగా పులి ప్రసన్న ఈ రెండు పార్టీ లకు ధీటుగా పోటీ లో ఉండడం విశేషం. బి.సి.నినాదం తో ఏ పార్టీ అండ లేకుండా స్వతంత్ర అబ్యర్తి గా బరీలో ఉండడం, బి.సి.సామాజిక వర్గ పెద్దల సపోర్టు ఉండడం తో ఈ జిల్లా పట్టబద్రుల మొగ్గు ఎటు వైపు ఉండా బోతుందో అనేది ప్రశ్నార్థకమే. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా. సభలు, సమావేశాలతో ప్రచారాన్నిపెంచాయి. ఆరు గ్యారెంటీలతో ప్రజలకు చేరువైనా అధికార పార్టీ అదే ఊపు ను కొనసాగించేందుకు కసరత్తులు చేస్తుండగా,మరో వైపు రాజకీయ సమీకరణాలు వేఘంగా మారుతున్నాయి.కొద్ది రోజుల క్రితం వరకు కాంగ్రెస్ గెలుపు ఖాయం అనే చర్చ ఉండేధీ, కానీ ఇపుడు కాంగ్రెస్ గెలుపు సులువు కాదని స్పష్టం అవుతుంది. బి.జె.పి అబ్యర్తి మల్క కొమురయ్య తో పాటు పులి ప్రసన్న ధీటుగా పోటీ ఇవ్వడం తో ఎన్నికల ఫలితాలు రసవత్తరంగా మారబోతున్నాయి. పైగా బి.సి.నినాదం కూడ కొంత వరకు పని చేసే ఆస్కారం ఉంది. ఈ ఎన్నికల్లో పూర్తిగా విద్యావంతుల భగస్వామ్యం ఉంటుంది కనుక ఫలితాలు ఊహించడం కష్టమే. బి.జె.పి.ఈ ఎన్నిక తో తన బల ప్రదర్శన చేయబోతుంది.ఆయా జిల్లాల్లోని విద్యావంతుల్లో తమ పట్టు ఎంతుందో ఈ ఎన్నికల తో ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇండియా, పాకిస్తాన్ అంటూ ఓ హైప్ తయారు చేసి వార్తల్లోకి వచ్చారు. కానీ యువత ఆ విషయాన్ని ఎలా తీసుకుంటుందో ఎన్నికల ఫలితాల తర్వాతనే తేట తెల్లం అయ్యేది. ఈ ఎన్నికలను కొందరు చాలా సేరియస్ గా తీసుకున్నారు. ఒక పార్టీ ఇండియా పాకిస్తాన్ కు లింకు పెడితో మరొకరు బి.సి. ల ఆత్మ గౌరవం అంటూ బి.సి. హక్కుల ఉద్యమానికి మొదటి మెట్టు గా ప్రకటిస్తున్నారు. ఒకప్పుడు జనాదరణ కలిగిన పార్టీ నుంచి ఏ అభ్యర్థి పోటీ చేసినా గెలుస్తాడనే అభిప్రాయం జనల్లో ఉండేది.కాల క్రమేణా,ఈ పద్దతి కాస్త మరుగున పడి కొత్త విధానానికి దారి తీసింది.జన బలం, ధన బలం, తో కొత్త విధానం వెఘంగా సమాజాన్ని చుట్టి వేసింది, ఇప్పుడు ఎక్కడ చూసిన అదే తంతు,ధనం ఉంటే గెలుపు సునాయసం అనే ధీమా నాయకుల్లో బలంగా ఏర్పడింది,కానీ ఈ ఎన్నికల కథ కొంత భిన్నంగా ఉంధి. ఫలితాలు కూడ భిన్నంగానే రావచ్చనే విశ్లేషణలు వెలువడుతున్నాయి, ఈ రోజే ఎన్నికలు,విద్యావంతుల నిర్ణయం ఎలా ఉంటుందో ! ఫలితాల కోసం మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే..

## పొట్లపల్లి శ్రీ స్వయంబు రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ.- శివనామ స్వరంతో మార్మోగిన ఆలయాలు.**

**- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు.భక్తులకు ఇబ్బంది కలగకుండా దేవదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు.**





**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 26(అక్షరం న్యూస్ )**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.శివోహం, శంభోశంకర, హరోహర మహాదేవ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి లో శ్రీ స్వయంబు రాజరాజేశ్వర స్వామివారికి మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించి,ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో ముచ్చటించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వర త్వరగా క్యు లైన్ లలో ఉన్న భక్తులను దర్శనానికి పంపించాలని అధికారులకు సూచించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం ఉదయం నుండే అభిషేకాలు జాగరణలతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.మహా శివరాత్రి సందర్భంగా అధికారులు ముందే సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.పొట్లపల్లి స్వయం భూ రాజరాజేశ్వర స్వామి హుస్నాబాద్ ప్రాంత వాళ్ళే కాదు ఇతర జిల్లాల వాళ్ళు కూడా కొంగు బంగారం.పెద్ద ఎత్తున ప్రతి సోమవారం స్వామి వారిని దర్శించుకుంటారు.భవిష్యత్ లో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తం.20 సంవత్సరాలుగా పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి శివరాత్రి కి దర్శించుకుంటున్న.ఈసారి ఆరెపల్లి నుండి పందిల్ల వరకు వయ పొట్లపల్లి మీదుగా డబుల్ రోడ్డు వేయడం జరిగిందని అన్నారు.ఈ ప్రాంతం అంత ప్రాజెక్టులు పూర్తి అయి మంచి పంటలతో సుభిక్షంగా ఉండలని ప్రజలు అందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండలని ఆ రాజ రాజేశ్వర స్వామిని వేడుకుంటున్నానని అన్నారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ హెల్త్ చెకప్ చేపించుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అభిషేకాలు, దీపారాధన చేపట్టారు. ఆలయాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ, భక్తులకు ఇబ్బంది లేకుండా దేవదాయ శాఖాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.అదేవిధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లోని సిద్దేశ్వర స్వామి దేవాలయం, మరియు మరకత లింగేశ్వర స్వామి దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు..

**ఓం నమః శివాయ శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది..**

**విస్తృత ఏర్పాటు చేసిన అధికారులు ఆలయ కమిటీ..**

**భక్తుల కోసం ప్రత్యేక బస్సులు..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 26 (అక్షరంన్యూస్)**





మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు శివాలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు ముస్తాబు చేశారు స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము న భక్తులు పోటెత్తారు బుధవారం అంకురార్పణ ధ్వజరోహణ హోమం వంటి పూజా కార్యక్రమాలు ఉత్సవాలు నిర్వహించారు లింగోర్భవ సమయంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి మహా రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం సామూహిక అభిషేకాలు నిర్వహించిన తర్వాత భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు శివరాత్రి రోజున మహా శివుని దర్శించుకుంటే కోటి జన్మల పాప పరిహారం జరుగుతుందని భక్తుల నమ్మకం దీంతో తెల్లవారుజామున మూడు గంటల నుండి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో భక్తులు బారులు తీరారు శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో ఉదయం 11 గంటలకు లక్ష రుద్రాక్షలతో జ్యోతిర్లింగానికి అభిషేకం నిర్వహించారు జ్యోతిర్లింగానికి అన్నాభిషేకాలు భక్తులచే నిర్వహించారు అనంతరం అన్నప్రసాద కార్యక్రమ నిర్వహించారు వైరా లోని పురాతన పాత శివాలయం పల్లిపాడు స్వయంభు శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు శివాలయం శ్రీ పులిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మండలంలోని అనేక శివాలయ దేవాలయ మందిరాల్లో అభిషేకాలు నిర్వహించారు హర హర మహాదేవ శంభో శంకర ఓం నమః శివాయ శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాలన్నీ మారు మోగాయి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అభిషేకాలకు భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది స్వామి వారిని దర్శించుకునేందుకు పాల్గొనే భక్తులకు దర్శనం కోసం భారీ క్యూ లైన్ లను ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు నాలుగు రోజులు పాటు జరిగే జాతరకు లక్షకు పైగా భక్తులు రానున్నడంతో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు మహిళా భక్తులకు స్థాన ఘట్టాల ఏర్పాటు చేశారు ఆలయ పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారాయి ఆంధ్ర పరిసర ప్రాంతాల మండలాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు మహాశివరాత్రి పర్వదినం నాడు భక్తులు పితృదేవతలకు పిండ ప్రదానాలు గావించి పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు జరిగే శ్రీ పార్వతీ పరమేశ్వర ల కళ్యాణానికి ముఖ్యఅతిథి లుగా విచ్చేసి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ లలిత దంపతులు కళ్యాణం జరిపిస్తారని ఆలయ అధికారులు తెలియజేశారు పంచాయతీరాజ్ అధికారులు భక్తులు సౌకర్యార్థం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేశారు జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఐదు చోట్ల ట్రాఫిక్ కేంద్రాలను ఏర్పాట్లు చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వైరా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు మధిర డిపో నుండి బస్సులను వైరా బస్టాండ్ నుండి ఆలయ ప్రాంగణం వరకు భక్తుల కొరకు ఏర్పాటు చేశారు మహాలక్ష్మి పథకం వినియోగించుకొని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారని ఆర్టీసీ అధికారులు తెలిపారు జాతరకు విద్యుత్ శాఖ పంచాయతీరాజ్ రెవెన్యూ పోలీస్ శాఖ ఎక్సైజ్ శాఖ వైద్యశాఖ పూర్తి సహకారం అందిస్తున్నారని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలియజేశారు డయేరియా వంటి అంటువ్యాధులు రాకుండా హెల్త్ క్యాంపు ఏర్పాట్లు చేశారు ఇందుకోసం ప్రత్యేకంగా పారిశుధ్యం సిబ్బందిని నియమించారు ఆలయ ప్రాంగణం ఆలయం చుట్టుపక్కల వివిధ రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు ఐదు రోజులు జాతర ఆలయం వద్ద రాత్రి సమయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం స్వయంభు శంబులింగేశ్వరి స్వామి దేవాలయం ప్రత్యేక పూజలు అభిషేకం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయకులు లలిత దంపతులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామిరెడ్డి గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ దంపతులు రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొరా రాజశేఖర్ మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ టీపీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి దొడ్డ పుల్లయ్య మల్లు రామకృష్ణ పొట్లపల్లి నాగేశ్వరరావు నూతి వెంకటేశ్వరరావు చింత నిప్పు మురళీధర్ రావు దొబ్బల సౌజన్య నంబూరు కనకదుర్గ పమ్మి అశోక్ రాంపుడి రోశయ్య బోళ్ళ గంగారావు తదితరులు పాల్గొన్నారు అనంతరం లక్ష్మీపురం గ్రామంలో విచ్చేసిన భక్తులందరికీ శ్రీరామ బలభద్ర దాసు జ్ఞాపకార్థం శ్రీరామ వెంకటేష్ శైలజ దంపతులు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

# మహిళలూ... ఆర్థిక విజయోస్తు



విజయ దశమి.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ పండగ. ఆర్థికంగా మనం చేస్తున్న తప్పులను సరి దిద్దుకొని, ఉన్నత స్థాయికి చేరేందుకు ఏం చేయాలన్నది తెలుసుకునేందుకు ఇంతకన్నా మంచి తరుణం ఏముంటుంది?అందుకే, ఆర్థికంగా మహిళలు విజయం సాధించేందుకు పాటించాల్సిన సూత్రాలేమిటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి? చూద్దాం.మహిళలకు సహజంగానే అనేక పనుల్లో నైపుణ్యం ఉంటుంది. ఆర్థిక వనరుల నిర్వహణ వారికి కొత్తేమీ కాదు. నిపుణులు, వ్యవస్థాపకులు, గృహిణులు ఎవరైనా సరే.. వారు సంపాదన, ఖర్చు, పొదుపు-పెట్టుబడుల వంటి నిర్ణయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. కొంతమంది ఇప్పటికీ చిన్న చిన్న సందేహాలతో ఆర్థిక నిర్ణయాలు తీసుకునే బాధ్యతను వేరే వారికి అప్పగిస్తుంటారు. ఈ పరిస్థితి రాకుండా మహిళలు తమ ఆర్థిక స్వేచ్ఛను కాపాడుకునేందుకు పాటించాల్సిన తొమ్మిది కీలక అంశాలను ఇక్కడ తెలుసుకుందాం.సరైన దృష్టితో..పెట్టుబడి అంటే రాబడిని పెంచాలి. నష్టాలను తగ్గించాలి. మదుపు చేసినప్పుడు సహనంతో ఎదురుచూడాలి. మార్కెట్ పరిస్థితులను మనం శాసించలేం. కానీ, మార్కెట్లో పెట్టుబడి అవకాశాలను ఎలా వినియోగించుకోవాలి అనేది నేర్చుకోవచ్చు. అందుబాటులో ఉన్న పథకాలను సరైన దృష్టితో చూడాలి. మీ ఆర్థిక స్థితి, సామర్థ్యం, నష్టభయాన్ని భరించే శక్తి, ఆంకాంక్షలకు అనుగుణంగా పెట్టుబడి పథకాలను ఎంచుకోవాలి. కొంతమంది స్నేహితులు, బంధువులు చెప్పిన మాటలు విని తమకు ఏమాత్రం అవగాహన లేని పథకాలను ఎంచుకుంటారు. నష్టపోయి తర్వాత ఆయా పథకాలను నిందిస్తారు. ఇది సరికాదు.భావోద్వేగాలకు దూరంగా..పొదుపు, పెట్టుబడి విషయంలో సరైన అవగాహన ఉన్నప్పుడే ఆర్థికంగా విజయం సాధించగలం. నిర్లక్ష్యంగా మదుపు చేసినప్పుడు ఒక వ్యక్తి ఆర్థిక వినాశనానికి దారి తీస్తుంది. ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆర్థిక విజ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరం. స్వల్పకాలంలోనే అధిక రాబడినిస్తామంటూ చెప్పే మోసపూరిత పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దు. ఇది ఎంతో ప్రమాదకరం. ఎవరు ఏమి చెప్పినా, భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవాలి. వాస్తవాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి.నిధిని విస్మరించొద్దు..ఎప్పుడు ఏ అనిశ్చితి మన ముందుకు వస్తుందో చెప్పలేం. అందుకే, అత్యవసర నిధి ఎంతో అవసరం. మీ ఆదాయం, ఖర్చులు, రుణ వాయిదాలు, ఇతర అవసరాలను ఒకసారి లెక్కించుకోండి. అవసరమైనప్పుడు వేగంగా నగదును తీసుకునేందుకు వీలుగా ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలి. స్వల్పకాలిక వ్యవధితో ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో జమ చేయడం మంచిది. మీ పేరుపై ప్రత్యేకంగా పొదుపు ఖాతా ప్రారంభించి, కేవలం అత్యవసర నిధి మాత్రమే అందులో ఉండేలా చూసుకోండి.సాధారణంగా బీమా పాలసీలంటే అన్నీ పురుషులకే అన్నట్లు భావిస్తారు. ఇది పొరపాటు. ఉద్యోగం చేస్తున్నా, గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా బీమా పాలసీ ఉండాల్సిందే. ఇది జీవితంలో అస్థిరత నుంచి మిమ్మల్ని కాపాడుతుంది. జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలు రెండూ మీ ఆర్థిక ప్రణాళికలో తప్పనిసరిగా ఉండేలా చూసుకోండి. అత్యవసర నిధి ఉంది కదా.. బీమా ఎందుకు అనే ధోరణి సరికాదు. ఈ రెండూ వేర్వేరు అని గుర్తించండి.లక్ష్యాలను నిర్ణయించుకోండి..మీ అత్యవసర నిధి, బీమా అవసరాలు తీరిన తర్వాత.. పెట్టుబడి పెట్టాలనుకుంటున్న మిగులు మొత్తం ఎంతన్నది చూసుకోవాలి. ఇందులో నుంచి స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలేమిటో నిర్ణయించుకోవాలి. అప్పుడే సరైన పథకాల్లో మదుపు చేయగలరు. ఈక్విటీల్లో దీర్ఘకాలం కోసం పెట్టుబడి పెట్టాలి. ఇందులోనూ స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్ వంటి షేర్లను ఎంచుకోవచ్చు. నేరుగా షేర్లలో మదుపు చేసినప్పుడు నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి, ప్రత్యామ్నాయంగా ఈక్విటీ డైవర్సిఫైడ్ మ్యూచువల్ ఫండ్లను పరిశీలించాలి. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు, స్థిర ఆదాయాన్నిచ్చే పథకాలనూ ఎంచుకోవాలి. స్వల్పకాలం కోసం బ్యాంకుల్లో రికరింగ్ డిపాజిట్లను ఎంచుకోవడం మంచిది.మిశ్రమ పథకాల్లో...మొత్తం పెట్టుబడిని ఒకే పథకానికి కేటాయించడం చాలామంది చేసే పొరపాటు. కేవలం బంగారం మాత్రమే కొంటాం అనుకుంటారు కొందరు. బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తూ వెళ్తారు మరికొందరు. ఇలా ఒకే పథకాన్ని నమ్ముకోవడం ఎప్పుడూ మంచిది కాదు. కొంత నష్టభయం ఉన్నా అధిక రాబడినిచ్చే ఈక్విటీ ఆధారిత పథకాలు, సురక్షితంగా ఉండే డిపాజిట్లు, బంగారం, డెట్ ఆధారిత పథకాలు పోర్ట్‌ఫోలియోలో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి. అప్పుడే దీర్ఘకాలంలో అవి మీ ఆర్థిక విజయ సాధనకు తోడ్పడతాయి.ఖర్చులను తట్టుకునేలా..పెట్టుబడులు ఎప్పుడూ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉండాలి. ఆదాయం లేని రోజున అవి మీకు భరోసాను కల్పించాలి. రాజకీయ అనిశ్చితి, వడ్డీ రేట్ల హెచ్చుతగ్గులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఇలా ఎన్నో అంశాలు మీ పెట్టుబడులను ప్రభావితం చేస్తాయి. వీటన్నింటినీ తట్టుకుంటూ స్థిరంగా మీ పెట్టుబడులు వృద్ధి చెందేలా చూసుకోవాలి. దీనికి ఈక్విటీలు ఒక మార్గం అని చెప్పొచ్చు. క్రమశిక్షణతో చేసే క్రమానుగత పెట్టుబడులు సంపదను సృష్టించడంలో మీకు సహాయం చేస్తాయి.లెక్క వేసుకుంటూ..ఏది ఎంత మేరకు అవసరం అనేది ముందే నిర్ణయించుకోవాలి. గతంలో చేసిన పొరపాట్లు ఏమున్నాయి, వాటిని ఎలా సరిదిద్దుకోవాలో చూసుకోవాలి. ఖర్చులు తగ్గించుకుంటూ.. పెట్టుబడులు పెంచేందుకు ఏ మార్గాలు అనుసరించాలి అనేది తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పటికే చేస్తున్న పెట్టుబడులు మీ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయా, మార్పులు చేర్పులు అవవసరమా చూసుకోవాలి.

**సలహా తీసుకోండి**

ప్రస్తుతం ఆర్థిక విషయాలను అర్థం చేసుకునేందుకు ఎన్నో మార్గాలున్నాయి. పలు బ్యాంకులు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు మహిళల కోసం ప్రత్యేకంగా సలహా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఆన్‌లైన్‌లోనూ మహిళలకు ఆర్థిక నిపుణుల సహాయం ఉచితంగానే అందుతోంది. వీటిలో నమ్మకమైన వాటిని ఎంచుకోవాలి. సొంతంగా పరిశోధన చేయడం తప్పనిసరి అని మర్చిపోకండి. ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టాలి. సరైన నిర్ణయం తీసుకోవడం, దాన్ని వెంటనే ఆచరణలో పెట్టడం.. ఈ సూత్రాలు పాటిస్తే చాలు.. ఆర్థికంగా విజయం సాధించడం పెద్ద కష్టమేమీ కాదు.



# బిజినెస్

## ఫ్లిప్‌కార్ట్ నుంచి మరో సేల్.. ఈ కార్డులపై డిస్కౌంట్స్




ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ మరోసేల్‌కు సిద్ధమైంది. ఇటీవల బిగ్ బిలియన్ డేస్ పేరుతో అతిపెద్ద సేల్ నిర్వహించిన ఆ సంస్థ..దసరా సందర్భంగా 'బిగ్ దసరా సేల్'ను నిర్వహిస్తోంది. 22వ తేదీ నుంచి 29 వరకు మొత్తం 8 రోజుల పాటు ఈ సేల్ జరగనుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ మెంబర్లకు ఒక రోజు ముందే ఈ సేల్ అందుబాటులోకి రానుంది.బిగ్ దసరా సేల్‌లో భాగంగా కోటక్, ఆర్‌బీఎల్, ఎస్‌బీఐ కార్డు హోల్డర్లకు 10 శాతం డిస్కౌంట్ అందిస్తున్నారు. ఐసీఐసీఐ కార్డు డెబిట్/క్రెడిట్ కార్డులపైనా ప్లస్ మెంబర్లకు 10 శాతం డిస్కౌంట్ లభిస్తుంది. అయితే, 21వ తేదీ ఒక్కరోజు మాత్రమే. సూపర్ కాయిన్ల ద్వారా 5 శాతం అదనపు డిస్కౌంట్ పొందొచ్చని ఫ్లిప్‌కార్ట్ పేర్కొంది. దీని తర్వాత ఫ్లిప్‌కార్ట్ దీపావళికి ముందు మరో సేల్ నిర్వహించనుంది.ఇక ఆఫర్ల విషయానికొస్తే.. స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, గృహోపకరణాలు, దుస్తులపై ఆఫర్లు ఇస్తున్నట్లు ఫ్లిప్‌కార్ట్ పేర్కొంది. ఇప్పటికే కొన్ని స్మార్ట్ ఫోన్లపై డీల్స్ ప్రకటించింది. మోటోరొలా ఎడ్జ్ 40, ఒప్పో రెనో 10 5జీ, గూగుల్ పిక్సెల్ 7ఏ, శాంసంగ్ ఎస్ 22 5జీ, పోకో ఎఫ్5, వివో టీ2 ప్రో వంటి మొబైల్స్‌పై ఆఫర్లు ప్రకటించింది. ఐఫోన్ 14 సహా పలు మొబైల్స్‌పై త్వరలో ఆఫర్లను రివీల్ చేయనుంది. బిగ్ బిలియన్ డేస్ సేల్ ధరలే ఇంచుమించు ఉండనున్నాయి. బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో ఆఫర్లు మిస్ అయిన వారు ఈ సేల్‌లో పాల్గొనొచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## చిన్నారుల దుస్తులు కొనేముందు..!

దుస్తుల నుంచి ఆడుకునే బొమ్మల వరకూ పిల్లలకు సంబంధించిన ప్రతిదానిలోనూ రసాయనాల జాడ కనిపిస్తోంది. ఈతరం అమ్మల్ని ఇది కంగారు పెట్టే విషయమే!అందుకే సేంద్రియ దుస్తులవైపు మళ్లుతున్నారు. మరవి నిజంగానే రసాయనాల్లేనివేనా? చాలా వస్త్ర సంస్థల ప్యాకేజింగ్‌లపై 'గ్రీన్', 'సస్టెయినబిలిటీ', 'ఎకోఫ్రెండ్లీ' లోగోలు కనిపిస్తుంటాయి. వాళ్లు చెప్పినంత మాత్రాన నమ్మేసి కొనేయకండి. సంస్థ వెబ్‌సైట్‌లోకి వెళ్లి లోతుగా పరిశోధించండి. రుజువు చేసే సర్టిఫికేషన్లు ఏమైనా ఉన్నాయేమో చూశాకే నిర్ణయం తీసుకోండి. దుస్తులు హాని కలిగించనివి అయితే సరిపోదు. వాటిపై వేసిన డై, రంగులు వంటివీ హాని కలిగించకూడదు. వాటి గురించీ తెలుసుకోండి. చూడటానికి బాగున్నాయనీ కొనేయొద్దు. సంస్థ నమ్మకమైనదా కాదా చెక్ చేసుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో వాటి గురించి వెతికినా సరిపోతుంది. ప్రొడక్ట్ కొనేముందు దానిపై రివ్యూలను ఓసారి చూసుకోండి. బంధువులు, స్నేహితుల అభిప్రాయాలను తెలుసుకుంటే వారి అనుభవం ఉపయోగపడుతుంది. చిన్నపిల్లలవి చూడటానికి బాగుంటే సరిపోదు. సౌకర్యంగానూ ఉండాలి. అందుకే ఎక్కువమంది ఎంపిక కాటన్ అవుతుంది. అయితే సేంద్రియ దుస్తులకొచ్చేసరికి అవి ఉత్పత్తి తక్కువ. దీంతో సహజంగానే ఖరీదు ఉంటాయి. సర్టిఫికేషన్ ఖర్చులు అదనం. తక్కువ ఖర్చు అనగానే నమ్మేయకండి. చాలావరకూ ఇలాంటి సంస్థలు వస్త్రతయారీ నుంచి దుస్తులు రూపొందే విధానం వరకూ ప్రతి దశ గురించీ వెబ్‌సైట్‌లో ఉంచుతాయి. వాటిని పరిశీలించి కొనడం ఉత్తమం.



## కాఫీ తాగితే ఏమవుతుందో తెలుసా?



ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మన చేతులను ఆక్రమించేది కాఫీ. ఒక కప్పు కాఫీ లేకుండా మీ రోజును ప్రారంభించడం కష్టమని మీరు భావిస్తున్నారా? రోజంతా రిఫ్రెష్‌గా ఉండేందుకు కాఫీ సహాయపడుతుంది. ఇది మైకము మరియు బద్ధకాన్ని ప్రేరేపించినప్పుడు, ఇది మీకు చాలా అవసరమైన పానీయం. కానీ మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, విషయాలు మీకు ఒకే విధంగా ఉండకపోవచ్చు. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవడానికి అనుసరించాల్సిన అంతులేని పరిమితులు ఉన్నాయి.ఒక కప్పు కాఫీ అన్నింటినీ సరిచేయగలదని తిరస్కరించడం లేదు మరియు ఒక కప్పు కాఫీ బరువు, ఒత్తిడి, అలసట మరియు క్యాన్సర్ అవకాశాలను నిర్వహించడంలో సహాయపడుతుందని మద్దతు ఉంది. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది సురక్షితమేనా? అనేది ప్రశ్న. ఈ కథనాన్ని చదవండి మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ మంచిదా? కాదా? దాని గురించి ఇక్కడ తెలుసుకుందాం.మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ సురక్షితమేనా?మధుమేహ వ్యాధిగ్రస్తులు 'ఏం తినాలి' మరియు 'ఏం తినకూడదు' అనే అంశం చాలా కాలంగా చర్చనీయాంశమైంది. కానీ కాఫీ మరియు టీ వంటి కెఫిన్ పానీయాల విషయానికి వస్తే, మనం తరచుగా హానిని చూడకుండా ఈ సమ్మేళనాల ప్రేమకు లొంగిపోతాము. కానీ మధుమేహం విషయానికి వస్తే, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది, ఇది టైప్ 1 డయాబెటిస్‌కు కారణమవుతుంది లేదా ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించదు, ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణమవుతుంది. ఇన్సులిన్ ప్రాథమికంగా ప్యాంక్రియాస్ ద్వారా స్రవించే హార్మోన్. ఇది కణాలలోకి చక్కెరను ప్రసరింపజేయడంలో సహాయపడుతుంది, ఇక్కడ అది సమర్థవంతంగా శక్తిగా మార్చబడుతుంది.గుండె వ్యాధి శరీరం తగినంత ఇన్సులిన్ తయారు చేయలేనప్పుడు లేదా సరిగ్గా ఉపయోగించలేనప్పుడు, ఆహారం నుండి గ్రహించిన చక్కెర రక్తంలో పెరుగుతుంది. ఇది అలసట, అధిక మూత్రవిసర్జన మరియు దాహం యొక్క భావాలకు దారితీస్తుంది. అలాగే, దీర్ఘకాలిక మధుమేహం గుండె జబ్బులు, దృష్టి నష్టం మరియు మూత్రపిండాల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది.

**కాఫీ మీ చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందా?**

సహజంగా చురుకుదనాన్ని మెరుగుపరచడానికి, బరువును నిర్వహించడానికి మరియు మీకు తక్షణ శక్తిని అందించడానికి కాఫీ తగినంత ఆరోగ్యకరమైనది. మధుమేహం విషయానికొస్తే, కాఫీ రక్తంలో చక్కెర పెరుగుదలకు కారణం కాదు. కానీ చక్కెర, పాలతో చేసిన క్రీమ్, ఐస్ క్రీమ్‌లు లేదా క్రీమ్ చీజ్ వంటి సంకలితాలు కాఫీలోని పోషక విలువలను తగ్గిస్తాయి. ఇది చక్కెర స్థాయిలలో అసమతుల్యత మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని కలిగిస్తుంది.అధ్యయనాల ప్రకారం, కాఫీలో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. వృద్ధాప్యం మరియు వ్యాధికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తుంది. అయితే, మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, మీరు కాఫీ మరియు ఇతర కెఫిన్ ఆధారిత పానీయాల తీసుకోవడం మితంగా ఉండేలా చూసుకోండి. ఎందుకంటే ఇది రక్తపోటు స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది.




**పరిశోధనలు ఏం చెబుతున్నాయి**

మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ ప్రభావం గురించి అనేక అధ్యయనాలు ఉన్నాయి. ఒకసారి కాఫీ తాగడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుందని ఒక అధ్యయనం చూపిస్తుంది, అయితే ఇతర పరిశోధనలు చక్కెర మరియు పాలు జోడించకుండా కాఫీ తాగడం వల్ల సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించవచ్చని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ తాగడం యొక్క ప్రభావాన్ని నిర్ధారించడానికి మరింత పరిశోధన అవసరం.

**ముగింపు గమనిక**

నిజానికి, కొన్ని అధ్యయనాల ప్రకారం, కెఫీన్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని మరియు చివరికి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని నమ్ముతారు. మార్గదర్శకాల ప్రకారం, మధుమేహం ఉన్న వ్యక్తులు ప్రయోజనాలను పొందేందుకు మరియు సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించడానికి కాఫీని మితంగా తీసుకోవాలి.

# రఘునాథపల్లి మండలంలో ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఫిబ్రవరి 26: మండలంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగాజరిగాయి. మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి, వెల్ది గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న శివాలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో మహా శివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించడంతో మహాశివరాత్రి ఉత్సవ శోభ సంతరించుకుంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి పూట జాగారం ఉండే భక్తుల సౌకార్యర్థం ఆలయాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వెల్ది గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన సుమారు రూ.45 వేల విలువైన పంచలోహ నాగాభరణ భూషణంను వారి తండ్రి జ్ఞాపకార్థం పొట్లపల్లి అమరేందర్ రావు-చంద్రిక దంపతులు స్వామి వారికి అందజేశారు. కార్యక్రమంలో కూరెల్లి పెద్దఉపేందర్-రేణుక దంపతులు, వేదకుమార్, వినయకుమార్, ఓరుగంటి శంకర్ లింగం. శోభారాణి, మైలారపు పూరచందర్, భువనేశ్వరి, కీర్తి వెంకటేశ్వర్లు ఉమారాణి, సింగిరెడ్డి కుమార్, చోల్లేటి తేజ శర్మ, తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా మహా శివరాత్రి వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 26 అక్షరం న్యూస్: మహా శివరాత్రి వేడుకలు బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా జరిగాయి పరమశివునికి అభిషేకాలు, అర్చనలు, శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాలు కనుల పండువగా జరిగాయి ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదిదేవునికి ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనడానికి పెద్ద ఎత్తున భక్తులు ఆలయాల వద్ద ఉదయం నుంచే బారులు తీరి మొక్కులు చెల్లించుకున్నారు రాత్రి వేళల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాగరణ నిర్వహించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని శివాలయంలో భక్తులు శివ కళ్యాణంలో పాల్గొని శివరాత్రి ప్రత్యేక జాగరణ చేశారు

## పేదల పక్షపాతి కాసాని ఐలయ్య.. తమ్మినేని



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 26 (అక్షరంన్యూస్)

ప్రాణం పోయేంతవరకు ప్రజల కోసమే పోరాడిన కాసాని ఐలయ్య పేద ప్రజల పక్షపాతి అని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం నాడు సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో సుందరయ్య భవనంలో ఇటీవల మరణించిన సిపిఎం రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని ప్రసంగిస్తూ రైతు కూలీల, కార్మికుల, వృత్తిదారుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలకు ఐలయ్య నాయకత్వం వహించాడన్నారు. కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాలలో పేదలకు ఇండ్ల స్థలాల కోసం అలుపెరగని పోరాటాలు చేశాడని, వేలాది మందికి ఇండ్ల స్థలాలు దక్కాయంటే ఆ ఘనత ఐలయ్యదేనని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వృత్తిదారులందరిని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించాడన్నారు. పలుసార్లు అనారోగ్యానికి గురైనా, చివరకు క్యాన్సర్‌లాంటి జబ్బుకు గురైనా పోరాటబాట వదలలేదని, ఆయన మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు లోటని ఆయన ఆశయాలను కార్యకర్తలు ముందుకు తీసుకుపోవాలని కోరారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ రైతు సంఘాలను, వృత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి రాజీలేని పోరాటాలు చేసిన ఐలయ్య జీవితం కమ్యూనిస్టులకు ఆదర్శం అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ భూస్వాములు, పెత్తందారులు, దోపిడీ వర్గాలపై పోరాడిన కాసాని గొప్ప పోరాటయోధుడని, ఆయన ఆశయ సాధనకు ముందుకు సాగుదామని చెప్పారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా ఐలయ్య చిత్రపటానికి తమ్మినేని పూలమాల వేయగా, నాయకులంతా ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి పద్మ, యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, జిల్లావ్యాపితంగా వచ్చిన జిల్లా కమిటి, డివిజన్ కమిటి, మండల కార్యదర్శులు, పూర్తికాలం కార్యకర్తలు పాల్గొన్నారు.




# కలకోడిమేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు..





**•నాగబంధకంను అందించిన దాతలను సన్మానించిన చైర్మన్ దిరిశాల దాసురావు..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 26 (అక్షరంన్యూస్) తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ సహిత కలకోడిమేశ్వర దేవాలయంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ దిరిశాల దాసురావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గంధం నారాయణ, సీతామహాలక్ష్మి దంపతుల చిన్న కుమార్తె శ్రీలక్ష్మి, నాగబాబు దంపతులు 50 వేలు విలువ చేసే నాగబంధకంను బహుకరించారు. అనంతరం నాగబంధకంను అందించిన దాతలను చైర్మన్ దాసురావుతో పాటు గ్రామ పెద్దలు శాలువాలతో సన్మానించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణం వైభోగమేతంగా నిర్వహించనున్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన గోళ్ళ శ్రీనివాసరావు, కోటేశ్వరమ్మ దంపతులు తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, వడ్డే కృష్ణవేణి, చెరుకుపల్లి పుష్పావతి, దిరిశాల చిన్న నరసింహారావు, దిరిశాల బాబు, వడ్డే వెంకటేశ్వరరావు, గోళ్ళ ఐతం రాజు, కొత్తపల్లి పిచ్చయ్య, సాధం చిన్న వెంకటి, కొత్తపల్లి వీరస్వామి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనకల్‌లో శ్రీనాగకమలేశ్వర ఆలయంలో అడపా అనిల్ చౌదరి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ నాగకమలేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి పూజలు..







**అన్నదానాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ/ 26 (అక్షరంన్యూస్)

నూతనకల్ లో శ్రీ నాగకమలేశ్వర ఆలయంలో అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక పూజలో పాల్గొన్న సత్తుపల్లి శాసనసభ సభ్యురాలు మట్ట రగామాయి దయానంద్.. ఘనంగా స్వాగతం పలికిన గ్రామ ప్రజలు.. యువత శాలువాతో సన్మానించిన గ్రామ యువత..మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నూతనకల్ గ్రామంలో కొలువైవున్న శ్రీ నాగకమలేశ్వర ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రగామాయి దయానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటి సభ్యులు, అడపా అనిల్ , గణేషులరవి , వంశీ, వెంకటయ్య , చేడే వెంకన్న మట్ట రాగమాయి దయానంద్ కి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా విచ్చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కి ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీరజ చౌదరి , తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , దీవిల కృష్ణయ్య,బాబు , కిరణ్ ,రాయల రాము , గుర్రం శ్రీను అన్న ,గోగులా వెంకటయ్య , వరికొల్లి రమేష్, సూరి నారాయణ,యూత్ విభాగం నాయకులు తోట శ్రీకాంత్, వరికొల్లి వంశీ, గాంధీ,మధు,వీరబాబు, భారత్ బాబు ,శ్రీకాంత్, లక్ష్మన్, ప్రసాద్, రవీంద్ర , తదితరులు పాల్గొన్నారు.

# నీలాద్రి ఆలయంలో పూజలు చేసిన ఎంపీ రఘురాంరెడ్డి..

**స్వాగతం పలికిన తల్లాడ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 26 (అక్షరంన్యూస్)

పెనుబల్లి మండలంలోని నీలాద్రిశ్వర ఆలయంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఆయన ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు ఆలయానికి పోటేత్తా రు. నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి ఎంపీకి ఘన స్వాగతం పలికారు. ఆయనతోపాటు డైరెక్టర్ బొడ్డు రామ్ లక్ష్మణ్ స్వాగతం పలికి దేవాలయంలోకి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యకుడిగా తుమ్మలపల్లి



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఫిబ్రవరి 26: ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడిగా మండలంలోని కన్నాయిపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సోమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో బుధవారం జరిగిన ఎన్నికల కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా మాదవిశెట్టి వరూధిని, ఎన్నికల పర్యవేక్షకులుగా బెజుగం బిక్షపతి, పడకంటి రవిం దర్, సరాబు అంజనేయులు, గంగిశెట్టి అనూజ, తమ్మి స్రవంతి, గందె సోమన్న, మాశెట్టి వేణుగోపాల్, చీదర జగదీష్, బజూరి మణికాంత్, గోలి రాజశేఖర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడమే లక్ష్యంగా అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్, గన్ను నర్సింహులు, కూరెల్లి చిన్నఉపేందర్. అయితా జయరాములు, శ్యాంశెట్టి శంకరయ్య, పోకల శివకుమార్, గందె వీరయ్య, పల్ల వెంకటరమణ, రవి. గందె లిరిల్ కుమార్, ఓరుగంటి శంకర్ లి%శీ%గం, పుల్లూరి నరసింహులు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వరంగల్ జిల్లాలోని వేయి స్తంభాల గుడిలో నృత్య కళా ప్రదర్శన లో పాల్గొన్న. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు మనవరాలు

**లిఖిత సాయి శ్రీ నృత్య కళ ప్రదర్శన...**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 26 (అక్షరం న్యూస్)

మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా వరంగల్ జిల్లాలోని వేయి స్తంభాల గుడిలో

నృత్య కళా ప్రదర్శన లో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు మనవరాలు లిఖిత సాయి శ్రీ నృత్య కళ ప్రదర్శన కార్యక్రమం వరంగల్ జిల్లాలోని వేయి స్తంభాల గుడి దగ్గర నిర్వహించారు .ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు . కుటుంబ సమేతంగా విచ్చేసి చిన్నారి నృత్య కళా ప్రదర్శన తిలకించి చిన్నారిని ఆశీర్వదించి చిన్నారి.మరి ఎంతో ఉన్నత స్థానాలకు వెళ్లాలని వారి తల్లిదండ్రులకు. ఖమ్మం జిల్లాకు ఎంతో పేరు ప్రత్యేకతలు తెచ్చి పెట్టాలని కొనియాడారు.

# శివపార్వతుల రథయాత్రలో ఎమ్మెల్యే దంపతులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా జనగామ శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో భాగంగా రథ యాత్ర లో మరియు శివపార్వతుల కళ్యాణం లో గౌరవ రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రసూన మనాలి రాజ్ ఠాగూర్ దంపతులు పాల్గొన్నారు. ఆలయంలో నిర్వాహకులు స్వాగత సన్నాహాలు ఏర్పాటు చేశారు. ఈ రథయాత్ర తనలో పండుగగా జరిపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా మల్లన్న ఆలయంలో అడిషనల్ కలెక్టర్ వేణు



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 26

(అక్షరం న్యూస్) మహాశివరాత్రి పురస్కరించుకొని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు. ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ముగ్గురు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్కు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు అభిషేకాలు అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు అడిషనల్ కలెక్టర్ కు శాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు

## పోలింగ్ కేంద్రాలను పర్శిలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి




మద్నూర్ /ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి పోలింగ్ కేంద్రాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పర్శిలించడం జరిగిందని స్థానిక తహసీల్దార్ ముజిబ్ తెలిపారు. ఈ నెల 27న పట్టుభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. బుధవారం రోజున పోలింగ్ కేంద్రాన్ని పర్శిలించి పోలింగ్ సామాగ్రిని అందజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకునే విధంగా పక్కడబందిగా విధులు నిర్వహించాలని, ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించి ప్రశాంతంగా పోలింగ్ జరిగే విధంగా సహకారం అందించాలని కోరారు. చట్టాలను ఉల్లాంఘించిన వారిపై చట్టపారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరశీలనలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసీల్దార్ ముజిబ్, ఎంపీడీఓ రాణి, పోలింగ్ సిబ్బంది ఉన్నారు.

## ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలి

**బాబుల్ రెడ్డినగర్‌లో సనాతన సేవా సమితి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 26 / అక్షరం న్యూస్ : ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలి మాజీ కౌన్సిలర్ వెంకటేష్ అన్నారు. బాబుల్ రెడ్డి నగర్ లో మహాశివరాత్రి సందర్భంగా ఉమ్మడి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శివాలయంలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వేద పండితులతో రుద్రాభిషేకం, అభిషేకాలు, అర్చనలు మహెూన్నతంగా జరిగాయి. అందులో భాగంగా సనాతన సేవా సమితి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ వెంకటేష్ పాల్గొని పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి ఆ అర్ధ నారీశ్వరుడి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి పండుగ సందర్భంగా శివభక్తులు ఉపవాస దీక్షను భక్తి శ్రద్ధలతో ఆచరించడం మన హిందూ సంప్రదాయం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖశాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని ఆ పరమశివుని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల కాలనీకి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సనాతన సేవా సమితి ఏర్పాటు చేసిన పండ్ల పంపిణీ కార్యక్రమంలో సమితి సభ్యులను అభినందించారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో మహా శివరాత్రి పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 26 (అక్షరంన్యూస్)

పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం కేశవాపురం గ్రామాలలో ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్టించిన, శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండలం పరిధిలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో, లక్ష్మీదేవిపల్లి పంచాయితీలోని శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయాలలో నిర్వహించిన శివరాత్రి ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు.

ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ తల్లి దేవస్థాన మాజీ డైరెక్టర్ ఎస్ విఆర్ కె ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై. వెంకటేశ్వర్లు, గంధం నరసింహారావు, సందు ప్రభాకర్, గంధం సతీష్, బానోత్ బాలాజీ, అజిత్‌లి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా పాల్వంచలో పలు దేవాలయాలలో జరిగిన పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 26 (అక్షరంన్యూస్)

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు శివాలయాల్లో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. పాత పాల్వంచ చింతలచెరువు కట్టపై వున్న ఆత్మలింగేశ్వరస్వామి దేవాలయంలో కొత్వాల పూజలు చేశారు. బొల్లోరుగూడెం లోని శ్రీలలితకామేశ్వర స్వామి దేవాలయంలో, దమ్మపేట రోడ్ శ్రీనివాస కాలనీ గుట్ట వద్ద గల శివాలయంలో, అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలోలి జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమ్మగుడి మాజీ డైరెక్టర్ %వాం=ఖ% ఆచార్యులు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, సందు పరభాకర్, మిరియాల కమలాకర్, శివలెంక అశ్విని కుమార్, శనగా రామచందర్, నాగభూషణం, అజిత్ కుమార్, మస్నా శ్రీనివాస్, కేశబోయిన కోటేశ్వరరావు, ముడిక శ్రీనివాసరావు, చెరుకు అశోక్, మహీపతి వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టిలో శివరాత్రి వేడుకలు నిర్వహణ



మద్నూర్ / ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్ – కామారెడ్డి)

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఎమ్మేవార్ గోవింద్ ఇటుక బట్టిలో బుధవారం రోజున శివ రాత్రి ఉత్సాహాలు నిర్వహించడం జరిగింది . మహారాష్ట్ర లోని కందార్ పుల్వార్ గ్రామ మహరాజ్ ప్రతి ఏటా బిచ్కుంద శివరాత్రి ఉత్సాహాలకు పాదయాత్ర ద్వారా చేరుకోవడం జరుగుతుంది . ఎమ్మేవార్ గోవింద్ గత 13 సంవత్సరాల నుండి పాదయాత్ర ద్వారా వెళ్లే భక్తులకు ఇటుక బట్టిలో పూజలు నిర్వహించి భక్తులకు శివరాత్రి అల్పాహారం అందించి ఆశీర్వాదాలు పొందటం జరుగుతుంది . ఎమ్మేవార్ గోవింద్ – అనురాధ కుటుంబీకులు శివరాత్రి రోజున ఇటుక బట్టీలో మహరాజ్ బస్వరాజ్ యొక్క ఆశీర్వాదాలు తీసుకోవడం జరుగుతుంది . ఇటుక బట్టిలో శివరాత్రి ఉత్సాహాల సందర్భంగా మహరాజ్ శివరాత్రి యొక్క విశిష్టత తదితర అంశాలను భక్తులకు తెలియజేసి దైవ భక్తి చాటుకొనే విధంగా కీర్తనలు , భజనలు , భక్తి ప్రసంగాలు తెలియజేయడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో గ్రామస్థులు , ఇటుక బట్టి కార్మికులు , భక్తులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా సృష్టి స్థితి లయ కారకుడైన పరమేశ్వరునికి ప్రీతికరమైన మహాశివరాత్రి వేడుకలు బుదవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని మల్లాపూర్ లో గల ఇందూరు చెరువు కట్ట సమీపంలో ఉన్న అతి పురాతన శివాలయంలో బుదవారం తెల్లవారు జామునుండే ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ బుడిగె పర్శరాములు గౌడ్ ఆద్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణాన్ని జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని శివలింగానికి అభిషేకాలు నిర్వహించి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. దీంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు గ్రామానికి చెందిన గుడాల మహేష్ అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్నానాల లక్ష్మీపురంలో డిప్యూటీ సీఎం భట్టి గారితో కలిసి ప్రత్యేక పూజలు చేసిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి


**పల్లిపాడు, వైరా శైవ క్షేత్రాల వద్ద అన్నదానాలు ప్రారంభించిన ఎంపీ**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 26 (అక్షరంన్యూస్) వైరా:మహా శివరాత్రి పండుగను పురస్కరిం చుకొని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి, పల్లిపాడు గ్రామంలోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని స్నానాల లక్ష్మీపురం దేవాలయం వద్ద ఎంపీ కలుసుకున్నారు. ఆ తర్వాత రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఉచిత అల్పాహార సెంటర్ ను ఎంపీ రఘురాం రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో..రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండలాధ్యక్షులు వడ్డే నారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, సీనియర్ నాయకులు రాంపుడి రోశయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బీడీకే.రత్నం, నాయకులు దొడ్డా పుల్లయ్య, దార్నా రాజశేఖర్, ఈవోలు హరిచంద్ర శేఖర్, ఆర్.శ్రీకాంత్, ఆలయ చైర్మన్లు దొడ్డా ఉషారాణి పుల్లయ్య, తాటిపల్లి లలిత శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హర హర మహాదేవ.. శంభో శంకరా..

**తెల్లవారుజామున 4 గంటలకే శివయ్యను దర్శించుకున్న ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 26 (అక్షరంన్యూస్)

దమ్మపేట:మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని.. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి బుధవారం తెల్లవారుజామున.. 4 గంటలకే ఆ పరమ శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామంలోని స్వయంభూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయాన్ని సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి.. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. సుగంధ ద్రవ్యాలతో కూడిన పంచామృతాభిషేకం జరిపించారు. దుర్గమ్మ వారు, భువన సుందరి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉభయ జిల్లాల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రావు గంగాధరరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

# చిత్రోదయం

## ఆయన పక్కన లేకపోతే కష్టంగా ఉంది : రకుల్



అతి తక్కువ సమయంలో టాలీవుడ్ అగ్ర కథానాయికగా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్, స్టార్ హీరోలు అందరితోనూ ఆమె యాక్ట్ చేసింది. జాకీ భగ్నానీతో పెళ్లి తర్వాత పూర్తిగా ముంబై మకాం మార్చేసింది. గతేడాది ఫిబ్రవరి 21న జాకీతో ఆమె పెళ్లి జరిగింది. ప్రేమ వివాహంతో ఒకటైన ఈ జంట ఇటీవలే తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. అయితే షూటింగ్ సమయంలో తన భర్తను చాలా మిస్ అవుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ సమయంలో మా ఆయనను బాగా మిస్ అవుతున్నట్టు అనిపిస్తుంటుంది. అయన పక్కన లేకపోతే చాలా కష్టంగా ఉంది. ఆ సమయంలో అతనికి దూరంగా ఉన్నాను అనే ఫీల్‌ను పోగొట్టుకోవడానికి ఆయన స్వెట్ షర్ట్స్‌ను ధరిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. ఓ సెల్ఫీ ఫొటోను పంచుకుంది రకుల్. అందులో ఆమె 'జేబీ' అనే పేరుతో భర్త పేరును సూచించే హుడి ధరించి ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇటీవల మేరే హస్బెండ్ కే బీవీ' సినిమాతో బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకొచ్చింది రకుల్. తదుపరి ఆమె చేతిలో ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాలున్నాయి. తెలుగులో అయితే ఆమె సైన్ చేసిన సినిమా ఒకటీ లేదు.

## విడాకులపై స్పందించిన పినిశెట్టి



తమిళ నటుడు ఆది పినిశెట్టి విడాకులు తీసుకోబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. పెళ్ళైన మూడేండ్లకే తన భార్య నటి నిక్కీ గల్రానీతో విడిపోతున్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించాడు ఆది పినిశెట్టి. నటుడు ఆది పినిశెట్టి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఒక విచిత్రం, గుండెల్లో గోదారి సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నాడు. సరైనోడు, నిన్ను కోరి, రంగస్థలం సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. ప్రస్తుతం శబ్దం. సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. వైశాలీ సినిమా దర్శకుడు అరివళగన్ ఈ సినిమా దర్శకత్వం వహిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే రీసెంట్‌గా అతడిపై విడాకుల వార్తలపై ఆది స్పందించాడు. నిక్కీ గల్రానీతో నేను విడాకులు తీసుకుంటున్నట్లు వచ్చిన వార్తలు చూసి చాలా బాధపడ్డాను. పెళ్లి కాకముందు నిక్కీ నాకు మంచి స్నేహితురాలు. నా ఫ్యామిలీతో కూడా బాగా కలిసిపోయింది. ఇంట్లో వాళ్లకి కూడా నిక్కీ బాగా నచ్చడంతో తనతో ఉంటే సంతోషంగా ఉంటాను అనిపించింది. దీంతో ఇంట్లో చెప్పి పెద్దల అంగీకారంతో మేము పెళ్లి చేసుకున్నాం. ప్రస్తుతం సంతోషంగా జీవిస్తున్నాం. అయితే మేమిద్దరం విడిపోతున్నామని పలు యూట్యూబ్ ఛానల్స్‌లో కథనాలు వచ్చాయి. అవి చూసి చాలా కోపం వచ్చింది. ఇలాంటి యూట్యూబ్ ఛానల్స్ వ్యూస్, క్లిక్స్ కోసం ఎంతకైనా తెగిస్తారని పట్టించుకోవడం మానేశాను అంటూ ఆది వెల్లడించాడు.

## ప్రభాస్ ప్రశాంత్ వర్మ కాంబోలో పాన్ ఇండియా సినిమా



హనుమాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ ప్రస్తుతం 'జై హనుమాన్' సినిమాను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇదే కాకుండా నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో ఒక సినిమా.. అలాగే ఇండియన్ ఫస్ట్ సూపర్ వుమెన్ ప్రాజెక్ట్ మహాకాళి అనే ప్రాజెక్ట్‌లను చేయబోతున్నాడు ప్రశాంత్ వర్మ. అయితే ఈ మూడు సినిమాలు కాకుండా తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి తాజాగా మరో సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ వర్మ ఒక సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుండగా.. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్క్రిప్ట్ సనులు జరుగుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ ప్రాజెక్ట్ కోసం త్వరలోనే ప్రభాస్ లుక్ టెస్ట్‌లో పాల్గొననున్నారని సమాచారం. ఇక ఈ సినిమాను కన్నడ టాప్ బ్యానర్ హెూంబలే ఫిలిమ్స్ నిర్మించబోతున్నట్లు టాక్. మైథలాజికల్ మూవీగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# త్వరలో తెలుగులో ఛావా




బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం ఛావా. ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు నమోదు చేస్తుంది. ఇప్పటికే రూ.370 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.400 కోట్ల మార్క్‌కి దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా ఒక హిందీలోనే విడుదల కావడంతో వేరే భాషలో చూద్దామనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైన విషయం తెలిసిందే. మరోవైపు ఈ సినిమాను తెలుగు వెర్షన్‌లో విడుదల చేయాలని కూడా పెద్ద ఎత్తున్న డిమాండ్ వచ్చింది. దీంతో చిత్రయూనిట్ దిగివచ్చి తెలుగులో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ గీతా ఆర్ట్స్ ఈ సినిమాను మార్చి 07న తెలుగులో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా తెలుగు వెర్షన్‌కి డబ్బింగ్ పనులు జరుగుతుండగా.. త్వరలోనే మూవీ నుంచి అధికారిక ప్రకటన వెల్లడించనున్నట్లు సమాచారం. ఈ సినిమాలో విక్కీ కౌశల్ పాత్రకి తెలుగు అగ్ర హీరోతో డబ్బింగ్ చెప్పిస్తున్నట్లు సమాచారం.

## మన్నత్‌ను వీడబోతున్న షారుఖ్‌ఖాన్




**రూ.24 లక్షలు చెల్లించి అద్దె ఇంటిలోకి...**

బాలీవుడ్ బాద్‌షా, నటుడు షారుఖ్ ఖాన్ తన ఇంటి (మన్నత్)ని వీడబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్‌గా మారాయి. షారుఖ్ ఇల్లు మన్నత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముంబైలో ఉన్న మోస్ట్ టూరిస్ట్ ప్లేస్‌లలో ఇది కూడా ఒకటి. షారుఖ్‌ని చూద్దామని వచ్చి అతడు కలవకపోయిన అతడి ఇంటిముందు ఫొటో దిగి వెళతారు అభిమానులు. ఇక షారుఖ్ కూడా తన బర్త్‌డే జరుపుకున్న ప్రతిసారి ఈ ఇంటి బాల్కానీ మీదకి వచ్చి అభిమానులకు ధన్యవాదాలు చెబుతాడు. అయితే తాజా సమాచారం ప్రకారం షారుఖ్ మన్నత్‌ని వీడబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ భవనం లోపల రెనోవేషన్ పనులు జరుగబోతున్నట్లు సమాచారం.

అందుకే షారుక్ మన్నత్‌ని వదిలి అద్దె అపార్ట్‌మెంట్‌లోకి వెళుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ముంబయిలోని పాలి హిల్ ప్రదేశంలో ఉన్న 'పూజా కాసా' అనే భవనంలో రెండు డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌లను షారుఖ్ అద్దెకి తీసుకున్నారని వార్తలు బయటకు వచ్చాయి. ఇక ఈ రెండు ఆపార్ట్‌మెంట్‌లకు కలిపి ఏడాదికి దాదాపు రూ.2.9 కోట్లు షారుఖ్ అద్దె చెల్లించనున్నట్లు సమాచారం. మరోవైపు షారుఖ్ కంపెనీ రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పటికే నెలకు రూ.24 లక్షలు అద్దె చెల్లించినట్లు రిపోర్ట్స్ బయటకు వచ్చాయి.

## యాక్టింగే తన ఫస్ట్ లవ్ : సమంత



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. అయితే, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఇంతలోనే తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించడం.. తన మాజీ భర్త రెండో పెళ్లి చేసుకోవడం సామ్‌ను తీవ్రంగా బాధించాయి. వీటన్నింటి నుంచి తేరుకుని ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారింది. వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌లో మెరిసిన సమంత.. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్న వెబ్ సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్' షూట్‌లో జాయిన్ అయింది.

ఈ నేపథ్యంలో కొంతకాలం విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి రావడం పట్ల సమంత స్పందించారు. ఇకపై విరామం తీసుకోనని ప్రకటించారు. యాక్టింగ్ తన ఫస్ట్ లవ్ అని పేర్కొన్నారు. 'సినిమాలు నా మొదటి ప్రేమ. నేను ఇకపై నటనకు విరామం తీసుకోను. ఇప్పటికే చాలా గ్యాప్ ఇచ్చాను. తిరిగి మీ సామ్ మీ ముందుకు వరుస చిత్రాలతో వస్తుంది' అని ప్రకటించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్' పూర్తి చేసే పనిలో ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత మరో చిత్రం కూడా రెండు నెలల్లో సెట్స్ మీదకు వెళ్తుందని పేర్కొంది. కాగా, విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

## ఉపాసన తల్లిదండ్రుల పెళ్లి వార్షికోత్సవంలో ఉపాసన, రామ్‌చరణ్ సందడి

టాలీవుడ్ స్టార్ నటుడు రామ్‌చరణ్ సతీమణి, మెగా కోడలు ఉపాసన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. ఫ్యామిలీకి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు పంచుకుంటూ ఉంటుంది. తాజాగా తన తల్లిదండ్రుల వివాహ వార్షికోత్సవ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన క్యూట్ వీడియో ఇన్‌స్టా వేదికగా ఉప్సీ షేర్ చేసింది. ఉపాసన తల్లిదండ్రులు శోభన, అనిల్ కామినేని వివాహ వార్షికోత్సవ వేడుకలను కుటుంబ సభ్యులు గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. దుబాయ్ బీచ్‌లో కుటుంబం అంతా కలిసి సందడి చేశారు.

ఈ వేడుకల్లో ఉపాసన, రామ్ చరణ్‌తోపాటు వారి ముద్దుల కుమార్తె క్లీంకార ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇందుకు సంబంధించిన క్యూట్ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఉప్సీ తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక క్లీంకార పుట్టి ఈ జూన్ 20వ తేదీకి రెండేళ్లు పూర్తి కానున్న విషయం తెలిసిందే.



# క్రీడోదయం

## కీలక మ్యాచ్ లో ఇంగ్లాండ్‌కు ఎదురుదెబ్బ

**గాయంతో మైదానాన్ని వీడిన మార్క్ వుడ్**




ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా జరుగుతోన్న కీలక చావురోవో మ్యాచ్ లో ఇంగ్లాండ్ కు ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే ఆ జట్టు ఆటగాడు బ్రైడన్ కార్సె గాయంతో టోర్నీ నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో పేసర్ కూడా గాయంతో దూరం కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అఫ్గానిస్థాన్ తో జరుగుతోన్న మ్యాచ్ లో ఇంగ్లాండ్ పేసర్ మార్క్ వుడ్ గాయం తగిలి మ్యాచ్ మధ్యలో రెండు సార్లు మైదానాన్ని వీడాడు. అఫ్ఘానిస్థాన్ ఇన్నింగ్ ప్రారంభించిన తర్వాత.. తన నాలుగో ఓవర్లో ఇంగ్లాండ్ పేసర్ మార్క్ వుడ్ మోకాలికి గాయమైంది. దీంతో అతడు కాసేపు మైదానంలో కూర్చుండి పోయాడు. అప్పుడు ఫిజియో వచ్చి తాత్కాలిక చికిత్స అందించగా కాస్త అసౌకర్యంగానే తిరిగి బౌలింగ్ చేశాడు వుడ్. అలా తన ఓవర్ ను పూర్తి చేసుకుని మైదానాన్ని వీడాడు.ఆ తర్వాత అఫ్ఘానిస్థాన్ స్కోర్ 167/4 (కాస్త అటు ఇటుగా) ఉన్న సమయంలో మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు మార్క్ వుడ్. అప్పుడు తన ఎడమ కాలిలో అసౌకర్యంతోనే బౌలింగ్ చేస్తూ ఇబ్బంది పడుతూ కనిపించాడు. ఆ తర్వాత కాసేపటికి మరోసారి మైదానాన్ని వీడాడు. దీంతో అతడు తన 10 ఓవర్ల కోటా పూర్తి చేయడం అనుమానంగానే మారింది. అతడు ఇప్పటివరకు తన 8 ఓవర్ల కోటాలో ఒక్క వికెట్ కూడా తీయకుండా 50 పరుగులు సమర్పించుకున్నాడు. మార్క్ వుడ్ ఐపీఎల్ లో సీఎస్కే, లఖ్ నవూ సూపర్ జెయింట్స్ కు ప్రాతినిధ్యం వహించాడు. కానీ అతడు తరచుగా గాయాల బారిన పడటం వల్ల తక్కువ ఐపీఎల్ మ్యాచులే ఆడాడు. ఐదు మ్యాచుల్లో 16.27 యావరేజ్, 10.91 స్ట్రైక్ రేట్ తో 11 వికెట్లు మాత్రమే తీశాడు. దీంతో అతడిని ఈ సీజన్ ఐపీఎల్ వేలంలో కొనడానికి ఏ ఫ్రాంఛైజీ ఆసక్తి చూపలేదు.

## పాకిస్థాన్ జట్టులో కీలక మార్పులు

**ఐదుగురు స్టార్ ఆటగాళ్లను తొలగించే అవకాశం!**



ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన తర్వాత పాకిస్థాన్ జట్టులో కీలక మార్పులు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పాకిస్థాన్ జట్టు నుంచి కనీసం ఐదుగురు స్టార్ ఆటగాళ్లను పాక్ క్రికెట్ బోర్డు తొలగించే అవకాశం ఉంది. ఇందులో బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్, నసీమ్ షా వంటి స్టార్ ఆటగాళ్ల పేర్లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. 29 ఏళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ రూపంలో ఐసీసీ టోర్నమెంట్ ను నిర్వహించే అవకాశం పాకిస్థాన్ కు లభించింది. కానీ ఈ కీలక టోర్నమెంట్ లో ఆతిథ్య పాకిస్థాన్ జట్టే మొదటగా నిష్క్రమించింది. పాకిస్థాన్ న్యూజిలాండ్, భారత్ జట్ల చేతిలో ఘోర పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ జట్టులోని కొంత మంది ఆటగాళ్లపై ప్రమాద కత్తి వేలాడుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన తర్వాత ఐదుగురు ఆటగాళ్లను జట్టు నుంచి తొలగించే అవకాశం ఉంది. పాకిస్థాన్ పేలవ ప్రదర్శనకు కెప్టెన్ మహ్మద రిజ్వాన్ బాధ్యత వహించాల్సి ఉంటుంది. బ్యాటింగ్ లో పేలవ ప్రదర్శనను పక్కన పెట్టినప్పటికీ.. ఈ ఆటగాడు తన కెప్టెన్సీలో పాక్ క్రికెట్ అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించాడు. ఏ మైదానంలో ఎలాంటి ప్లేయింగ్ 11ను వాడుకోవడంలో కెప్టెన్ గా రిజ్వాన్ విఫలమయ్యాడు. రిజ్వాన్ బ్యాటింగ్ గురించి మాట్లాడుకుంటే.. మొదటి మ్యాచ్ లో న్యూజిలాండ్ పై 3 పరుగులకు, భారత్ పై 46 పరుగులు మాత్రమే చేశాడు. కివీస్ జట్టుపై రిజ్వాన్ స్ట్రైక్ రేట్ 22 కాగా.. భారత్ పై 59గా ఉంది. ఈ క్రమంలో రిజ్వాన్ కెప్టెన్సీతో పాటు స్థానం ప్రమాదంలో ఉన్నాయి. ఇటీవల కాలంలో పాకిస్థాన్ జట్టు పేలవ ప్రదర్శనకు ప్రధాన కారణం బాబర్ ఆజం. ఫార్మాట్ ఏదైనా బాబర్ యాజమాన్యం నమ్మకాన్ని బద్దలు కొట్టాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గురించి మాట్లాడితే.. భారత్ పై బాబర్ ఆజం 30 పరుగులు కూడా చేయలేకపోయాడు. న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ లో చాలా నెమ్మదిగా ఇన్నింగ్స్ ఆడడంతో పాక్ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది.

## టాప్5లోకి దూసుకొచ్చిన విరాట్ కోహ్లీ

**ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విడుదల**




ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తిరిగి టాప్–5కి చేరుకున్నాడు. ఒక స్థానం మెరుగుపరుచుకుని ఐదో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక బాబర్ అజామ్, శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. యంగ్? క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ 9వ ర్యాంకులోనే కొనసాగుతుండగా, కేఎల్ రాహుల్ రెండు స్థానాలు మెరుగై 15వ ర్యాంక్?కు చేరుకున్నారు. మరోవైపు, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో శ్రీలంక స్టార్? స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్? పొజిషన్?లో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో రషీద్ ఖాన్, కుల్‌దీప్ యాదవ్ ఉన్నారు. అయితే గాయం నుంచి కోలుకుని ప్రస్తుత జట్టులో రాణిస్తున్న టీమ్‌ఇండియా స్టార్ మహ్మద్ సిరాజ్ మాత్రం రెండు స్థానాలకు దిగజారి 12వ ర్యాంకుకు పడిపోగా, షమి ఒక స్థానం మెరుగై 14వ ర్యాంకులో నిలిచాడు.ఇదిలా ఉండగా, ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టాప్–10లో ఈ సారి ఎటువంటి మార్పులు లేవు. అఫ్గానిస్థాన్ స్టార్ క్రికెటర్? మహ్మద్ నబీ టాప్? పొజిషన్?లో ఉండగా, రవీంద్ర జడేజా 9వ ర్యాంకులో కొనసాగుతున్నారు. న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ మైకేల్ బ్రాస్‌వెల్ ఏకంగా 26 స్థానాలు ఎగబాకి 11వ ర్యాంక్?కు చేరుకున్నాడు. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు విరాట్ అద్భుత శతకంతో సమాధానమిచ్చాడు.

100 (116 బంతుల్లో) అదరగొట్టాడు. విరాట్?కు వన్డేల్ల ఇది 52వ సెంచరీ కాగా, ఓవరాల్?గా 82వ అంతర్జాతీయ శతకం. ఈ లిస్ట్?లో విరాట్ కంటే ముందు సచిన్ తెందూల్కర్ (100 సెంచరీలు) ఒక్కడే ముందున్నాడు. ఈ మ్యాచ్?లోనే విరాట్ మరో ఘనత సాధించాడు. ఇప్పుడా స్కోరే తన ర్యాంకింగ్స్? మెరుగుపడేందుకు దోహదపడిందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.కాగా, ఈ మ్యాచ్?లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ విజయంలో విరాట్ సెంచరీతో కీలక పాత్ర పోషించింది. వన్? డౌన్?లో క్రీజులోకి వచ్చిన విరాట్ మ్యాచ్ పూర్తి చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్?లో 52వ సెంచరీ నమోదు చేశాడు. ఓవరాల్?గా విరాట్?కు ఇది 82వ అంతర్జాతీయ శతకం.

## దాయాదుల పోరుతో పైసా వసూల్ అవుతుంది

**హైబ్రీడ్ మోడల్లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ**

**మాజీ క్రికెటర్, కామేంటేటర్ ఆకాశ్ చోప్రా**



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ హైబ్రీడ్ మోడల్లో జరుగుతుండటంతో భారత్ ఆడే మ్యాచ్ లు దుబాయ్ లో జరుగుతున్నాయి. అయితే ఈ విధానం వల్ల భారత్ కు అడ్వాంటేజీ ఉందన్న విదేశీ ప్లేయర్ల విమర్శలపై తాజాగా మాజీ క్రికెటర్ కమ్ కామేంటేటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. దుబాయ్ లోని ఒక్క వెన్యూలోనే మొత్తం మ్యాచ్ లు ఆడటం వల్ల ఇండియాకు కచ్చితంగా అడ్వాంటేజీ అని, అయితే అందులో కూడా ఒక ప్రాబ్లం ఉందని పేర్కొన్నాడు. ఇక టోర్నీలో ఎనిమిది జట్లు పాల్గొంటుండగా, మిగతా ఏడు జట్లు పాక్ లోని రావాల్పిండి, కరాచీ, లాహోర్ లో మ్యాచ్ లు జరుగుతున్నాయి. దీనికి తోడు పాక్, న్యూజిలాండ్, బంగ్లా జట్లు దుబాయ్ లో మ్యాచ్ ఆడతనున్నాయి. ఇన్ని వేదికల్లో ఆడటం వల్ల ఆ జట్లకు కాస్త ఇబ్బందేనని తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ, భద్రతా కారణాలతో పాక్ లో పర్యటించక పోవడం వల్ల ఇండియాకు అడ్వాంటేజీ వచ్చిందని తెలిపాడు. ఇండియా దుబాయలో ఆడుతున్నప్పటికీ, హోమ్ అడ్వాంటేజీ లేదు కదా అని ఆకాశ్ తెలిపాడు. అక్కడి పిచ్ రూపకల్పనలో భారత పాత్ర ఏమీ ఉండబోదని సూచించాడు. దుబాయ్ కూడా పాక్ ఆధీనంలో ఉంటుందని, అక్కడి పిచ్, స్టేడియం అన్ని విషయాలు పాక్ కంట్రోల్లోనే ఉంటాయని పేర్కొన్నాడు. ఇక పదే పదే భారత్, పాక్ మ్యాచ్ లను ఒకే గ్రూపులో ఐసీసీ టోర్నీల్లో ఆడించడం వెనకాల మర్మాన్ని తెలిపాడు. ఈ మ్యాచ్ ల వల్ల కనకవర్షం కురుస్తుందని, అందుకే కచ్చితంగా ఈ రెండుజట్ల మధ్య మ్యాచ్ ఉండేలా ఐసీసీ జాగ్రత్తలు తీసుకుంటుందని వ్యాఖ్యానించాడు. ఫుట్ బాల్ లో బ్రెజిల్ వర్సెస్ అర్జెంటీనా పోరుతో దాయాదుల పోరును పోల్చాడు. అంతర్జాతీయ ఫుట్ బాల్ సమాఖ్య (ఫిఫా) ఏర్పాటు చేసే మ్యాచ్ ల్లో కచ్చితంగా బ్రెజిల్, అర్జెంటీనా మ్యాచ్ లు ఉండేలా షెడ్యూల్ రూపొందిస్తుందని, దాని నుంచి స్ఫూర్తి పొంది ఐసీసీ ఇలా చేస్తుండవచ్చు అని ఆకాశ్ తెలిపాడు. టోర్నీ ఆరంభంలోనే దాయాదుల పోరును ఏర్పాటు చేయడం వల్ల కచ్చితంగా పైసా వసూల్ అవుతుందని తెలిపాడు. ఈ మ్యాచ్ కు ఎంత రేట్ పెట్టినా, టికెట్లు కొనుగోలు చేస్తారని, టీవీల్లోనూ విరగబడి చూస్తారని తెలిపాడు. తాజా మెగాటోర్నీలో కూడా బారత్, పాక్ పోరు విజయవంతమైంది. ఈ మ్యాచ్ ను స్టేడియంలో వేలాది మంది చూడగా, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వీక్షించారు. అయితే టోర్నీలో భారత్ సెమీస్ కు వెళ్లగా, పాక్ ఇంటిముఖం పట్టింది. దీంతో మరోసారి దాయాదుల పోరును అభిమానులు మిస్సవబోతున్నారు. ఇక మెగాటోర్నీలో తదుపరి లీగ్ మ్యాచ్ ను మార్చి 2న న్యూజిలాండ్ తో ఆడనుంది. ఆ తర్వాత మార్చి 4 నుంచి నాకౌట్ మ్యాచ్ లు ప్రారంభం కానున్నాయి.

## గుజరాత్ పై ఢిల్లీ అలవోక విజయం

**టేబుల్ టాపర్ గా నిలిచిన ఢిల్లీ**



డబ్ల్యూపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జోరు కొనసాగుతోంది. రెండుసార్లు రన్నరప్ ఢిల్లీ.. తాజాగా టేబుల్ టాపర్ గా నిలిచింది. మంగళవారం బెంగళూరులో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై ఆరు వికెట్లతో సునాయాస విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు చేసింది. జట్టులో భారతి ఫుల్ మాలి (29 బంతుల్లో 40 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) ధనధాన్ ఇన్నింగ్స్ తో టాప్ స్కోరర్ గా నిలిచింది. బౌలర్లలో శిఖా పాండే, మారిజానే కాప్, అన్నాబెల్ సదర్లాండ్ లకు తలో రెండు వికెట్లు దక్కాయి. ఛేదనను 15.1ఓవర్లలో నాలుగు వికెట్లకు 131 పరుగులు చేసి విజయం సాధించింది. జెస్ జొనసెన్ ఆల్ రౌండ్ షో (32 బంతుల్లో 61 నాటౌట్, 9 ఫోర్లు, 2 సిక్సర్లు, 1–24)తో అదరగొట్టింది. దీంతో మరో 29 బంతులు ఉండగానే అలవోక విజయాన్ని ఢిల్లీ సొంతం చేసుకుంది. దీంతో మూడు విజయాలతో టేబుల్ టాపర్ గా నిలిచింది. జొనసెన్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. బుధవారం జరగబోయే మ్యాచ్ లో యూపీతో ముంబై తలపడనుంది. ముందుగా బ్యాటింగ్ ప్రారంభించిన గుజరాత్ .. తొందరగానే పీకల్లతో కష్టాల్లో కూరుకుపోయింది. హర్లీన్ డియోల్ (5), కెప్టెన్ యాష్లీ గార్డెనర్ (3), ఫక్షబ్ లిచ్ ఫిల్డ్ , కశ్వీ గౌతమ్ డకౌట్లుగా వెనుదరిగడంతో ఒక దశలో 60–6తో దయనీయమైన స్థితిఓలో నిలిచింది. మధ్యలో డియేంద్ర డాటిన్ (26) కాస్త పోరాడినా, ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయింది. ఈ దశలో భారతి, తనుజా కన్వర్ (16) జట్టును ఆదుకున్నారు. ఏడో వికెట్ కు 51 పరుగులు జోడించడంతో గుజరాత్ గౌరవ ప్రదమైన స్కోరును సాధించింది. అలాగే ఎక్స్ట్రాల రూపంలో మరో 21 పరుగులు కూడా రావడం గుజరాత్ కు ప్లస్ పాయింట్ గా మారింది. మిగతా బౌలర్లలో టిటాస్ సాధుకు ఒక వికెట్ దక్కింది. ఛేజింగ్ లో ఢిల్లీకి ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. కెప్టెన్ మెగ్ ల్యానింగ్ (3) విఫలమైంది. ఈ దశలో షెఫాలీ వర్మ (27 బంతుల్లో 44, 5 ఫోర్లు, 3 సిక్సర్లు) తో కలిసి జొనసెన్ జట్టును ముందుకు నడిపించింది. వీరిద్దరూ గుజరాత్ బౌలర్లను ఓ ఆటాడుకోవడంతో స్కోరు బోర్డు చెకచెకా కదిలింది. వేగంగా ఆడిన షెషాలీ ఔటవడంతో రెండో వికెట్ కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మధ్యలో మిడిలార్డర్ బ్యాటర్లు జెమీమా రోడ్రిగ్స్ (5), అన్నాబెల్ సదర్లాండ్ (1) త్వరగానే ఔటైనా మారిజాన్ (9 నాటౌట్) తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చింది. ఈక్రమంలో కేవలం 26 బంతుల్లోనే జొనసెన్ ఫిఫ్టీ పూర్తి చేసింది. మిగతా బౌలర్లలో కశ్వీ గౌతంకి రెండు, గార్డెనర్, తనుజాకు ఒక వికెట్ దక్కింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609